డీపీవోగా రాధమ్మ

రాయచోటి (కలెక్టరేట్), జూన్ 16 (ఆంధ్రజ్యోతి): డీపీవోగా రాధమ్మ సోమవారం బాధ్యతలు చేపట్టారు. అనంతరం కలెక్టర్ శ్రీధర్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజల అవసరం మేరకు తన సేవలు అందిస్తానని, జిల్లాలో పంచాయతీలకు సంబంధించిన ఏ సమస్యనైనా తనకు నేరుగా చెప్పుకోవచ్చని తెలిపారు.

సూర్యఘర్ పథకంతో
రూ.78 వేల రాయితీ

● ఎస్పీడీసీఎల్ సీజీఎం జానకిరామ్


కార్యక్రమంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా, పక్కన సీజీఎం జానకిరామ్

మదనపల్లె టౌన్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సూర్యఘర్ పథకంతో లబ్ధిదారులకు రూ.78 వేల వరకు రాయితీ వర్తిస్తుందని ఎస్పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్ జానకిరామ్ తెలిపారు. సోమవారం స్థానిక ప్రైవేటు ఫంక్షన్ హాల్లో సూర్యఘర్ పథకంపై ప్రజలకు అవగాహన సమావేశం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా మాట్లాడుతూ సూర్యఘర్ పథకంతో విద్యుత్ బిల్లులు భారం కాకుండా అతి తక్కువగా బిల్లులు వస్తాయన్నారు. బ్యాంకు రుణాల ద్వారా ఇళ్లపై సోలార్ పవర్‌ప్లాంట్లు ఏర్పాటు చేసుకోవాలన్నారు. సీజీఎం మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని దేశవ్యాప్తంగా కోటి సర్వీసులు లక్ష్యంగా సూర్యఘర్ పథకం అమలు చేస్తోందన్నారు. ఒక కిలోవాట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్లకు రూ.78 వేల రాయితీ వస్తుందన్నారు. దీని ద్వారా ప్రతి ఇంటికి ఏడాదికి రూ.32,400 విద్యుత్ బిల్లు ఆదా అవుతుందన్నారు. ఎస్పీడీసీఎల్ సిబ్బంది గ్రామాలు, పట్టణాల్లో విస్తృతంగా ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీడీసీఎల్ ఎస్ఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఈఈ గంగాధరం, రిటైర్డ్ ఈఈ విజయభాస్కర్ నాయుడు, ఏడీఈ హరికుమార్, ఏఈలు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపండి

● కలెక్టర్ చామకూరి శ్రీధర్

రాయచోటి (కలెక్టరేట్), జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యలపై శ్రద్ధ చూపి అర్జీలను బాధ్యతగా పరిష్కరించాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని గ్రీవెన్స్ హాల్‌లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని పటిష్ఠంగా నిర్వహించాలన్నారు. అందిన ప్రతి అర్జీని ఎప్పటికప్పుడు బాధ్యతాయుతంగా వందశాతం పరిష్కరించాలన్నారు. మండల, డివిజన్ స్థాయిలో నిర్వహించే గ్రీవెన్స్‌లో ప్రజా సమస్యలపై దృష్టి పెట్టాలన్నారు. ప్రతి అధికారి యోగాంధ్రలో భాగస్వాములు కావాలని, ప్రజలు యోగాంధ్రలో పాల్గొనే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ ఆదర్శ్ రాజేంద్రన్, డీఆర్వో మధుసూదన్‌రావు, ఆర్డీవో శ్రీనివాస్, ఎస్డీసీ రాఘవేంద్ర, అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

అక్కడ వైసీపీదే పెత్తనం..?

● పలు మండలాల్లో శాసిస్తున్న వైసీపీ ప్రజాప్రతినిధులు
● గత ప్రభుత్వంలో కోట్లాది రూపాయల దుర్వినియోగం
● కూటమి ప్రభుత్వంలో విచారణ శూన్యం
● టీడీపీలో గ్రూపు తగాదాలు



(రాయచోటి-ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో టీడీపీ, జనసేన, బీజేపీ కూటమి ప్రభుత్వం నడుస్తోంది. అయితే జిల్లాలోని పలు మండలాల్లో మాత్రం వైసీపీకి చెందిన స్థానిక ప్రజాప్రతినిధుల పెత్తనమే నడుస్తోంది. మండల పరిషత్ అధ్యక్షులుగా వైసీపీకి చెందిన వాళ్లు ఉండడంతో మండలాలు ఇంకా ఆ పార్టీ గుప్పిట్లోనే ఉన్నాయి. పైకి ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్‌చార్జ్‌లు టీడీపీ వాళ్లే ఉన్నప్పటికీ పాలన మొత్తం వైసీపీ కనుసన్నల్లోనే నడుస్తోంది. ముఖ్యంగా అధికార తెలుగుదేశం పార్టీలోని గ్రూపు తగాదాలు కూటమి పార్టీల మధ్య విభేదాలే వైసీపీ పెత్తనానికి కారణమవుతున్నాయి. ఇంకా పలు మండలాల్లో టీడీపీలో నాయకత్వలేమి కూడా కారణమవుతోంది. ఇదంతా చూస్తున్న వాళ్లు కూటమి అధికారంలో ఉందా? వైసీపీనే కొనసాగుతుందా? అని విస్తుపోతున్నారు.

జిల్లాలోని 30 మండలాల్లోనూ వైసీపీ నాయకులే ఎంపీపీలుగా ఉన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు స్థానిక సంస్థల ఎన్నికల్లో అరాచకమే జరిగింది. జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో ప్రత్యర్థి పార్టీ నాయకులను కనీసం నామినేషన్లు కూడా వేయకుండా దౌర్జన్యం చేశారు. నామినేషన్ పత్రాలు బలవంతంగా లాక్కుని చించేశారు. దీంతో దాదాపు ఒకటో.. రెండో మినహా అన్ని చోట్ల వైసీపీ అభ్యర్థులే ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ నేపథ్యంలోనే అన్ని మండలాల్లోనూ మండల పరిషత్ అధ్యక్షులుగా వైసీపీ వాళ్లే ఉన్నారు. వైసీపీ అధికారంలో ఉన్నన్ని రోజులు దర్జాగా పెత్తనం చేశారు. తమకు నచ్చినట్లు నిధులు ఖర్చు చేశారు. చాలా వరకు పనులు చేయకుండానే బిల్లులు చేసుకున్నారు. ఇలా జిల్లాలో కోట్లాది రూపాయలు కాజేశారు. వైసీపీ ప్రభుత్వం పడిపోయి కూటమి అధికారంలోకి రాగానే ఈ మండలాల్లో ఇక పెత్తనం వైసీపీ వాళ్లది ఉండదని అందరూ ఊహించారు. అయితే అనుకున్నదొక్కటి.. అయిందొక్కటి.. అనే రీతిలో ప్రస్తుతం నడుస్తోంది.

పెత్తనమంతా వాళ్లదే

కూటమి ప్రభుత్వం ఏర్పడినప్పటికీ.. మండలాల్లో అధికారం వైసీపీనే చెలాయిస్తోంది. గతంలో తెలుగుదేశం పార్టీ అధికారంలో ఉన్నప్పుడు గెలిచిన మండలాలను సైతం వైసీపీ అధికారంలోకి రాగానే తన గుప్పిట్లో పెట్టుకుంది. అదిరించో.? బెదిరించో? తమ స్వాధీనంలో పెట్టుకుంది. అయితే కూటమి ప్రభుత్వం ఏర్పడి సంవత్సరం దాటినా వైసీపీ హవాను అడ్డుకోలేకుంది. కనీసం వైసీపీ అధికారంలో ఉన్న సమయంలో మండలాల్లో జరిగిన నిధుల దుర్వినియోగం, అవినీతి బాగోతాలపైనా దృష్టి పెట్టడం లేదు. కోట్ల రూపాయల నిధులు దుర్వినియోగం జరిగినట్లు లెక్కకు మించి ఫిర్యాదులు వస్తున్నా విచారణలు మాత్ర జరగడం లేదు. ఒకటో..రెండో చోట్ల తూతూ మంత్రంగానే విచారణ జరిగినట్లు తెలుస్తోంది. వైసీపీ నాయకులను ఎదుర్కొనే సమర్థులైన స్థానిక నాయకులు టీడీపీలో లేకపోవడం వైసీపీ పెత్తనం సాగడానికి కారణంగా చెబుతున్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలో పలు మండలాల్లో ఇప్పటికీ వైసీపీ నాయకులు చెప్పిందే జరుగుతోంది. వాళ్ల ప్రతిపాదించిన మేరకే మండల పరిషత్ నిధులు ఖర్చు చేస్తున్నారు. మండల సమావేశాల్లో అధికారులు వాళ్లకు ఎదురు చెప్పలేక మిన్నకుండిపోతున్నారు. ఇదే పరిస్థితి రాజంపేట నియోజకవర్గంలోనూ నడుస్తోంది. పలు మండల పరిషత్ సమావేశాలు వైసీపీ నాయకుల అజెండా మేరకే నడుస్తున్నాయి. ఇక్కడ టీడీపీ నాయకులు నిస్సహాయంగా ఉంటున్నారు. తంబళ్లపల్లె నియోజకవర్గంలో పరిస్థితి మరీ దారుణంగా తయారైందనే ఆరోపణలు ఉన్నాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన కొత్తలో కొన్ని నెలలు.. మండల సమావేశాలు జరగనీయకుండా టీడీపీ నాయకులు అడ్డుకున్నారు. ప్రజలు ఓట్లేయకుండా దౌర్జన్యంగా గెలిచిన ప్రజాప్రతినిధులు రాజీనామాలు చేయాలని నిరసనలు చేశారు. అయితే ఇప్పటి వరకు గత ప్రభుత్వ కాలంలో జరిగిన అవినీతి, అక్రమాలపై ఉన్నత స్థాయి విచారణ జరగాలని ఎక్కడా ఆందోళనలు జరగలేదు. నిర్దిష్ట ఫిర్యాదులూ చేయలేదు. దీంతో తంబళ్లపల్లె నియోజకవర్గంలో ఇప్పటికీ వైసీపీ హవానే కొనసాగుతోంది. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వంలోని పార్టీలు వైసీపీ ఆధీనంలో ఉన్న స్థానిక సంస్థలపై పట్టు బిగించేందుకు ప్రయత్నించాలని, గతంలో జరిగిన కోట్లాది రూపాయల నిధుల దుర్వినియోగంపై విచారణ జరిపించాలని పలువురు కోరుతున్నారు.

అత్యాచారం కేసులో ఇరువురికి జీవిత ఖైదు

● కడప మహిళ, 7వ అదనపు జిల్లా జడ్జి కోర్టు తీర్పు


జీవితఖైదు పడ్డ నిందితులతో పోలీసులు

రాయచోటి టౌన్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): వృద్ధురాలిపై అత్యాచారానికి పాల్పడిన ఇద్దరు నిందితులకు జీవితఖైదుతో పాటు రూ.లక్ష జరిమానా విధిస్తూ కడప మహిళ, 7వ అదనపు జిల్లా కోర్టు జడ్జి రమేశ్‌కుమార్ సోమవారం తీర్పు వెలువరించారు. గుడ్ ట్రయల్ మానిటరింగ్‌తో పోలీసు వ్యవస్థ బలోపేతం ద్వారా నిందితులకు వేగంగా శిక్షలు పడుతున్నాయని ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు తెలిపారు. సుండుపల్లె మండలం పెదినేని కాల్వ గ్రామం తోటి హరిజనవాడకు చెందిన 75 ఏళ్ల వృద్ధురాలు 2022 జూలై 9వ తేదీ రాత్రి తన ఇంటిలో నిద్రిస్తుండగా నవీన్, నరసింహులు ఆమెపై అత్యాచారం చేశారు. ఆమె ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన సుండుపల్లె ఎస్ఐ నరసింహుడు, రాయచోటి రూరల్ సీఐ లింగప్ప కోర్టులో చార్జ్‌షీట్ దాఖలు చేశారు. ఈ కేసులో పూర్వాపరాలు విచారించిన కడప మహిళ, 7వ అదనపు జిల్లా జడ్జి రమేశ్ కుమార్ నిందితులకు జీవిత ఖైదు, రూ.లక్ష జరిమానా విధిస్తూ తీర్పునిచ్చినట్లు తెలిపారు.

మహిళలను కించపరచడం దారుణం

● సాక్షి మీడియాను నిషేధించండి ● మదనపల్లెలో తెలుగు మహిళల ధర్నా



సబ్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న తెలుగు మహిళలు

మదనపల్లె టౌన్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రాజధాని అమరావతి మహిళలను వేశ్యలంటూ కొమ్మినేని శ్రీనివాసరావు, కృష్ణంరాజు వ్యాఖ్యానించడం ఈ తంతును సాక్షి మీడియా ప్రసారం చేయడం దుర్మార్గమని తెలుగు మహిళలు ధ్వజమెత్తారు. ప్రభుత్వం వెంటనే సాక్షి మీడియాను బ్యాన్ చేయాలని డిమాండ్ చేశారు. సోమవారం తెలుగు మహిళలు స్థానిక చిత్తూరు బస్టాండు నుంచి ర్యాలీగా వచ్చి సబ్‌కలెక్టరేట్ ఎదుట ధర్నా చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాజధాని కోసం సొంత భూములు ఇచ్చింది అధిక శాతం ఎస్సీ మహిళలే అని, వారిని కించపరిచేలా మాట్లాడటం దారుణమన్నారు. మహిళలను కించపరుస్తూ మాట్లాడిన వ్యక్తులు చరిత్రహీనులవుతారని, సాక్షి మీడియాపై ప్రజలకు నమ్మకం పోయిందన్నారు. వెంటనే ఈ ఘటనపై చర్యలు తీసుకోవాలని సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్‌కు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ కౌన్సిలర్లు తలారి రాధ, పులి మహాలక్ష్మి, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయమ్మ, భారతి, పద్మ, నందిని, రెడ్డిభూ, జాఫరున్నీసా, పెద్దసంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

'అన్నదాత సుఖీభవ'
ఈకేవైసీ గడువు పొడిగింపు

కలికిరి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్ పథకం కింద రైతులకు నిధులు విడుదల చేయనుందని, దీనికోసం ఈకేవైసీ చేసుకోవడానికి ఈనెల 20వ తేదీ వరకు గడువు పొడిగించినట్లు కలికిరి ఏవో ఎం.హేమలత తెలిపారు. సోమవారం ప్రభుత్వం నుంచి ఆదేశాలు అందినట్లు చెప్పారు. దీనికి గత నెలలోనే గడువు ముగిసిందని అయితే చాలామంది రైతులకు భూమి ఉన్నా అనర్హుల జాబితాలో ఉన్నారని ఆమె తెలిపారు. దీనిని గమనించిన ప్రభుత్వం మరో నాలుగు రోజులు గడువు పెంచినట్లు చెప్పారు. ఈకేవైసీ పూర్తి కాని రైతులంతా తమ పట్టాదారు పాసు పుస్తకం లేదా 1బి, ఆధార్ కార్డు, సెల్‌ఫోను తీసుకుని స్థానిక రైతు సేవా కేంద్రాల వద్దకు వెళ్లాలని, అక్కడ బయోమెట్రిక్ ద్వారా ఈకేవైసీ పూర్తి చేస్తారని చెప్పారు. లేదంటే ఈ పథకం వర్తించదని ఆమె తెలిపారు.

ఏపీఎండీసీ సీపీవోగా గోపినాథ్


సీపీవోగా బాధ్యతలు స్వీకరించిన గోపినాథ్‌కు శుభాకాంక్షలు తెలుపుతున్న గునిపాటి చెన్నరాయుడు

ఓబులవారిపల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : ప్రపంచ ప్రసిద్ధి గాంచిన ముగ్గురాళ్ల గనులు ఉన్న మంగంపేటకు నూతన చీఫ్ ప్రాజెక్టు ఆఫీసర్‌గా కె.గోపినాథ్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. మంగంపేట ప్రాజెక్టులో సీనియారిటీగా ఉంటూ డిప్యూటీ జనరల్ మేనేజర్‌గా పనిచేస్తున్న ఆయనకు సీపీవోగా ప్రభుత్వం పదోన్నతి కల్పించింది. ఇక్కడ పనిచేసిన సుదర్శన్‌రెడ్డిని విజయవాడ హెడ్ ఆఫీసులో డీజీఎంగా బదిలీ చేస్తూ ఎండీ ప్రవీణ్‌కుమార్ నుంచి ఆదేశాలు జారీ చేశారు. ఈ సందర్భంగా స్థానిక మంగంపేట నాయకులు, టీడీపీ రాజంపేట పార్లమెంట్ ఉపాధ్యక్షుడు గునిపాటి చెన్నరాయుడు ఆధ్వర్యంలో ఆయనను శాలువా కప్పి సన్మానించారు. కార్యక్రమంలో గునిపాటి వేణు, పోతల లక్ష్మీనారాయణ, కొటారు సుబ్రమణ్యం, పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

అతి పెద్ద పారా మిలటరీ దళం సీఆర్పీఎఫ్

● డీఐజీ అనుపమ్ శర్మ


పాసింగ్ అవుట్‌కు సిద్ధంగా ఉన్న సైనికులు



క్యాడెట్‌లనుద్దేశించి ప్రసంగిస్తున్న డీఐజీ ప్రిన్సిపాల్ అనుపమ శర్మ

కలికిరి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): సీఆర్పీఎఫ్ ప్రపంచంలోనే అతి పెద్దదైన పారా మిలటరీ దళంగా గుర్తింపు పొందడం గర్వకారణమని, అలాంటి దళంలో కొత్తగా అడుగుపెడుతున్న వారు తమ నైపుణ్యాన్ని ప్రదర్శించి దేశ ఆంతరంగిక రక్షణ కోసం అహర్నిశలు అంకితభావంతో పనిచేయాలని సీఆర్పీఎఫ్ డీఐజీ, కలికిరి సీఐఏటీ ప్రిన్సిపాల్ అనుపమ్ శర్మ ఆకాంక్షించారు. సోమవారం స్థానిక ఉగ్రవాద నిర్మూలన, తీవ్రవాద నిరోధక శిక్షణ సంస్థ (కౌంటర్ ఇన్‌సర్జన్సీ అండ్ యాంటీ టెర్రరిజమ్-సీఐఏటీ)లో శిక్షణ పొంది పాసింగ్ అవుట్ తీసుకుంటున్న 241 మంది జవాన్లనుద్దేశించి ఆయన భావోద్వేగ ప్రసంగం చేశారు. రాబోయే కాలంలో వీరంతా ఈశాన్య భారత దేశంతో పాటు, జమ్ము-కశ్మీర్, ఇతర నక్సల్స్ ప్రభావిత ప్రాంతాల్లో కఠిన పరిస్థితుల మధ్య విధులు నిర్వహించాల్సి రావడం ఓ గొప్ప అవకాశంగా భావించాలని కోరారు. సీనియర్ల నుంచి రోజువారీ అనుభవాల ద్వారా శిక్షణలో సంపాదించిన సామర్థ్యానికి మెరుగులు దిద్దుకోవాలని తెలిపారు. 42 ఏళ్ల క్రితం తనకు మొదటి డ్రిల్ నేర్పించిన ఎస్.ఎం.దర్బారాసింగ్‌ను తానిప్పటికీ గుర్తుంచుకున్నానని, అదేవిధంగా కొత్త జవాన్లు కూడా వ్యవహరించాలని సూచించారు. 'కత్తి తళతళలతో మెరుపులు పడ్డాయి. ఎర్ర రక్తం భూమాతపై ప్రవహిస్తుంది. అయినా నాకు వరమివ్వండి శివా! నేను గెలిచినా ఓడి అమర వీరుడైనా.. జైహింద్.. జై భారత్ అంటూ డీఐజీ తన ప్రసంగాన్ని ముగించారు. అనుపమ శర్మ చేసిన ఉద్వేగ పూరిత ప్రసంగం ఆసాంతం గంభీర వాతావరణంలో సాగింది. సీఆర్పీఎఫ్ స్థాపించిన అనంతరం మొదటిసారి 241 జవాన్ల పాసింగ్ అవుట్ పెరేడ్ ఉద్విగ్న వాతావరణంలో కొనసాగింది. సీఆర్పీఎఫ్‌లోని వందలాది మంది అధికారులు, ట్రైనర్లు, ఉద్యోగులు వారి కుటుంబాలతో పాటు మదనపల్లె ఢిల్లీ పబ్లిక్ స్కూల్, స్థానిక జేఎన్టీయూ నుంచి అధ్యాపకులు, విద్యార్థులు కూడా పాల్గొన్నారు.

రియల్టర్ దారుణ హత్య

● పోలీసుల అదుపులో హతుడి భార్య


హత్య జరిగిన ఇంట్లో పరిశీలిస్తున్న క్లూస్ టీమ్


భార్య వనితతో గంగాధర (ఫైల్)

మదనపల్లె టౌన్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మండలంలోని బసినికొండ వద్ద రియల్టర్ దారుణ హత్యకు గురయ్యాడు. ఆదివారం అర్ధరాత్రి ఈ ఘటన జరగడంతో అప్రమత్తమై డీఎస్పీ, క్లూస్‌టీమ్‌తో పాటు తాలూకా పోలీసులతో సంఘటనా స్థలాన్ని పరిశీలించి దర్యాప్తు చేస్తున్నారు. ఈ కుట్ర వెనుక హతుడి భార్య హస్తం ఉందేమో అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. మదనపల్లె మండలం బసినికొండకు చెందిన కృష్ణమూర్తి కుమారుడు నారపగారి గంగాధర (37) రియల్ ఎస్టేట్, వడ్డీ వ్యాపారం చేస్తున్నాడు. అతడికి భార్య వనిత, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. ఆదివారం రాత్రి గంగాధర తన ఇంట్లో పడుకుని ఉండగా గుర్తుతెలియని వ్యక్తులు ముసుగులు ధరించి ఇంట్లోకి చొరబడి గంగాధర్‌పై కర్రలు, రాళ్లతో దాడి చేశారు. ఇంట్లో ఉన్న భార్య వనిత నోరు అదిమిపెట్టి గంగాధర తలపై పెద్ద బండరాయితో మోది హత్య చేసి పారిపోయారు. ఈ సమాచారం అందుకున్న డీఎస్పీ మహేంద్ర, తాలూకా సీఐ వెంకటరమణ సంఘటనా స్థలానికి చేరుకుని క్లూస్ టీమ్‌ను రప్పించి హత్య జరిగిన ఇంట్లో ఆధారాల కోసం పరిశీలించారు. సోమవారం ఉదయం గంగాధర మృతదేహాన్ని మదనపల్లె ప్రభుత్వాస్పత్రిలోని మార్చురీకి తరలించారు. హతుడి సోదరుడు వెంకటేశ్ ఫిర్యాదుతో పోలీసులు ముమ్మరంగా హత్య కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పోలీసుల అదుపులో హతుడి భార్య

హత్యకు గురైన గంగాధర భార్య వనితను అదుపులోకి తీసుకుని పోలీసులు విచారణ చేస్తున్నారు. గంగాధర ఇంట్లో పడుకుని ఉండగా ఇంట్లోకి దుండగులు ఎలా ప్రవేశించారు. తలుపు గడియ లేకుండా ఉండటం, హంతకులు దర్జాగా ఇంట్లోకి వచ్చి గంగాధరను హత్య చేయడం వెనుక ఎవరి సహాయం ఉంది అనే కోణంలో పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఇందులో భాగంగా వనితను, ఆమె పిల్లలను పోలీసులు వేర్వేరుగా విచారిస్తున్నారు. అలాగే గంగాధర, అతడి భార్య వనిత సెల్‌ఫోన్ కాల్ డేటాను కూడా పోలీసులు పరిశీలిస్తున్నారు. గంగాధర ఇంటి వద్ద పోలీసులకు కీలకమైన సీసీ కెమెరా ఫుటేజిలు లభ్యమయ్యాయి. ఆదివారం మధ్యాహ్నం కొంతమంది వ్యక్తులు గంగాధర ఇంటి చుట్టుపక్కల తిరుగుతూ రెక్కీ నిర్వహించిన విషయమై పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. పెద్దరాయితో గంగాధర తలపై మోది ఉండటం, రక్తపు మరకలు అంటిన బండరాయిని, తల వెంట్రుకలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.


హత్యకు గురైన రియల్టర్ గంగాధర

తండ్రి హత్య కేసులో గంగాధర నిందితుడే

బసినికొండకు చెందిన నారపగారి కృష్ణమూర్తి భూస్వామిగా ఉండేవాడు. అతడికి ఇద్దరు భార్యలు ఉండగా వారిలో మొదటి భార్య నారాయణమ్మకు గంగాధర, గణేశ్ అనే ఇద్దరు కుమారులున్నారు. కాగా నారాయణమ్మ మృతి చెందడంతో ఆమె చెల్లెలు ఉషను కృష్ణమూర్తి రెండో వివాహం చేసుకున్నాడు. ఉషకు వెంకటేశ్ అనే కుమారుడున్నాడు. ఈ క్రమంలో 2014 సంవత్సరంలో కృష్ణమూర్తి హత్యకు గురయ్యాడు. అప్పట్లో అతడి శవాన్ని బసినికొండ సమీపంలోని పొంతలచెరువులో పోలీసులు కనుగొని దర్యాప్తు చేయగా ఆ కేసులో ఉష, ఆమె తమ్ముడు రామకృష్ణ, కుమారుడు గంగాధరను నిందితులుగా పోలీసులు కేసు నమోదు చేశారు. ఆస్తి కోసమే కృష్ణమూర్తిని అప్పట్లో హత్య చేశారు. ఈ క్రమంలో తాజాగా గంగాధర హత్యకు గురి కావడంతో ఆ కోణంలో కూడా పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. ఈ విషయమై డీఎస్పీ మహేంద్ర మాట్లాడుతూ హత్య కేసును సాధ్యమైనంత త్వరగా ఛేదించి నిందితులను అరెస్టు చేస్తామన్నారు.

నకిలీ డీ.ఫారాలు, రికార్డులు స్వాధీనం

● ఆర్ఐ, వీఆర్వో ఇళ్లలో తనిఖీలు


శిబ్యాల మాజీ వీఆర్వో ఇంట్లో సోదాలు చేస్తున్న దృశ్యం

రాయచోటి టౌన్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): జిల్లా కేంద్రంతో పాటు రాయచోటి మండల పరిధిలోని శిబ్యాలలో సోమవారం కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాల మేరకు రెవెన్యూ అధికారులు, పోలీసులు తనిఖీలు చేపట్టారు. నకిలీ దస్త్రాలపై పలుమార్లు వచ్చిన ఫిర్యాదుల మేరకు స్పందించిన కలెక్టర్ తనిఖీలకు ఆదేశించారు.

ఈ నేపథ్యంలో రాయచోటి తహసీల్దార్ నరసింహకుమార్, అర్బన్ సీఐ వెంకటాచలపతి తమ సిబ్బందితో కలిసి పట్టణంలోని కొత్తపేట సింగపూర్ లైన్‌లో నివాసం ఉంటున్న, గతంలో రాయచోటి తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ ఇన్‌స్పెక్టర్‌గా పనిచేసిన వినీత్‌కుమార్ రెడ్డి ఇంటితో పాటు ఆయనకు అనుచరుడిగా వ్యవహరించిన చోటు అనే వ్యక్తి ఇంట్లో కూడా సోదాలు చేపట్టారు. అలాగే శిబ్యాల మాజీ వీఆర్వో నాగరాజారావు ఇంట్లో కూడా తనిఖీలు చేపట్టి భారీగా నకిలీ రెవెన్యూ రికార్డులు, డీఫారాలు, పాసుబుక్కులు, మ్యాప్‌లు, అసైన్‌మెంట్ దరఖాస్తులు స్వాధీనం చేసుకున్నారు. స్వాధీనం చేసుకున్న వాటిని కలెక్టర్‌కు అందజేయనున్నట్లు తహసీల్దార్ నరసింహకుమార్ తెలిపారు.

ఆ నాలుగు సబ్‌స్టేషన్లకూ..

శంకుస్థాపనతోనే సరి!

- ప్రారంభం కాని పనులు
- వెనక్కు మళ్లిన నిధులు
- దిష్టిబొమ్మల్లా శిలాఫలకాలు
- ఆవిరైన రైతుల ఆశలు
- తాజాగా రెండింటికి అనుమతులు


గట్టు పంచాయతీ కొత్తపల్లె వద్ద సబ్‌స్టేషన్ కోసం ఎమ్మెల్యే వేసిన శిలాఫలకం దుస్థితి


పెద్ద తిప్పసముద్రం మండలం బొంతలవారిపల్లె వద్ద దిష్టిబొమ్మలా మారిన శిలాఫలకం

బి.కొత్తకోట, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్న న్నాళ్లు చేయకుండా.. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గానికి ఆరు 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించారు. బి.కొత్తకోట మండలంలోని గట్టు పంచాయతీ కొత్తపల్లె, నగరపంచాయతీ పరిధిలోని శెట్టిపల్లి, పీటీఎం మండలంలోని పులికల్లు పంచాయతీ బొంతలవారి పల్లి, టీ.సదుం పంచాయతీ రామాపురం, ములకలచెరువు మండలంలోని మద్దినాయునిపల్లె, పాతకోట గ్రామాల్లో 2024 మార్చి 18న శిలాఫలకాలు వేశారు. ఇకపై తమకు లో ఓల్టేజీ సమస్య ఉండదని మోటార్లు బాగా నడుస్తాయని ఆయా ప్రాంతాల రైతులు భావించారు. అయితే అది కార్య రూపం దాల్చకపోవడంతో, ఆయా ప్రాంతాల్లోని రైతుల ఆశలు అడియాశలయ్యాయి.

నిధులు వాపసు

మూడు మండలాల్లో 6 విద్యుత్ సబ్‌స్టేషన్లకు గాను, ఒక్కో దానికి రూ.1.83 కోట్లు చొప్పున సుమారు రూ.10.80 కోట్లు నిధులు సైతం మంజూరయ్యాయి. నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి అయింది. నిర్మాణ పనులను కేఎస్ఆర్ ఏజెన్సీస్ అనే కంపెనీ దక్కించుకుంది. ఆరు చోట్ల సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు రెవెన్యూ అధికారులు స్థలాలను కేటాయిం చారు. అయినా నిర్మాణాలు ప్రారంభించలేదు. అదిగో.. ఇదిగో అంటుండగానే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. వైసీపీ ప్రభుత్వమూ పోయింది. నిధులు పక్కదారి పట్టేశాయి.

ఆ..నాలుగూ లేనట్టేనా?

శంకుస్థాపన చేసిన ఆరిం టిలో నాలుగు సబ్‌స్టేషన్ల ఏర్పాటు లేనట్టేనని తెలు స్తోంది. మంజూరైన నిధులు వెనక్కి వెళ్లగా , కూటమి ప్రభు త్వంలో తాజాగా పంపిన ప్రతిపా దనల మేరకు ములకలచెరువు మండలంలోని సోం పల్లి, పీటీఎం మండలంలోని రామాపురం గ్రామాలకు మాత్రమే 33 కేవీ సబ్‌స్టేషన్లు మం జూర య్యాయి. త్వరలో ని ర్మాణం ప్రారంభం కానుంది. బి.కొ త్తకోట మండల పరిధిలోని కొత్తపల్లి, శెట్టిపల్లి, పీటీఎం మండ లంలోని బొంతలవారిపల్లి, ములకలచెరువు మం డలంలోని మద్దినాయునిపల్లెలకు రిక్తహస్తమేనని అధికారులు చెబుతు న్నారు. వైసీపీ హయాంలో నాయకులు ఐదేళ్లూ పట్టించుకో కుండా తీరా చివరి నిమిషంలో హడావుడి చేసి, నిర్మాణాలపై శ్రద్ధ చూపకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని రైతులు వాపోతున్నారు. నిర్మా ణాలు పూర్తయి ఉంటే ఆరు సబ్‌స్టేషన్‌ల పరిధిలో సుమారు 40 గ్రామాల రైతులకు లాభం చేకూరేది. దీంతో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు దిష్టిబొ మ్మల్లా దర్శనమిస్తున్నాయి.

> లో ఓల్టేజీ సమస్య పరిష్కారం కోసం 33 కేవీ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కోట్లాది రూపాయలు మంజూరు చేయించామని, టెండర్లు కూడా పూర్తి అయ్యాయని, రెండునెలల్లో నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామంటూ అధికారాంతంలో వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ప్రకటించారు. ట్రాన్స్‌కో సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో అట్టహాసంగా శంకుస్థాపన కూడా చేశారు. అయితే, సబ్‌స్టేషన్‌ల ప్రారంభోత్సవం సంగతి అటుంచి నిర్మాణానికి ఇటుక కూడా పడలేదు. ఆ నిధులూ వెనక్కు మళ్లాయి.

రెండు మాత్రమే మంజూరు

ఎన్నికలకు ముందు అనుకున్న 6 సబ్‌స్టేషన్ల కథ ముగిసింది. ఆ నిధులు కూడా అప్పుడే వెనక్కు వెళ్లాయి. ఇప్పుడు మళ్లీ ప్రతిపాదనలు పంపగా సోంపల్లి, రామాపురం లకు నూతన సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభం అవుతాయి.

-గంగాధర్, డీఈ, ట్రాన్స్‌కో

ప్రతి ఉద్యోగీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలి


సమావేశంలో మాట్లాడుతున్న సీజీఎం జానకీరామ్

పీలేరు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగులు తమ ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్ల ఏర్పాటు చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎస్‌పీడీసీఎల్ చీఫ్ జ నరల్ మేనేజర్(సీజీఎం) జానకీరామ్ పిలు పునిచ్చారు. ఏపీ ట్రాన్స్‌కో పీలేరు డివిజన్ పరిధిలోని అన్ని విభాగాల సిబ్బందికి సో లార్ రూఫ్ టాప్ ప్లాంట్ల ఏర్పాటుపై సోమ వారం పీలేరులో ఆయన అవగాహన సమా వేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ వినియోగ దారులకు ఒక కిలో వాట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్‌లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్‌లకు రూ.78 వేల రాయితీని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. వినియోగదారు లు తమ వంతు వాటాగా 15 శాతం భరిస్తే మిగిలిన మొత్తం బ్యాంకు రుణంగా పొందవ చ్చునన్నారు. ఈ రాయితీలను సద్వినియోగం చేసుకుని ట్రాన్స్‌కో ఉద్యోగులు తమ ఇళ్లపై రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల విద్యుత్ బిల్లులు దాదాపు 70 శాతం తగ్గుతాయన్న సత్యాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ చంద్రశేఖర రెడ్డి, జిల్లా టెక్నికల్ డీఈ ఈశ్వర రెడ్డి, పీలేరు ఏడీఈలు అమీర్, శివయ్య, ఏఈలు ఇలాహి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయాలి

పీలేరు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఈ నెల 22 న తిరుపతిలో జరగనున్న బీసీ ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయాలని బీసీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆత్మగౌరవ భరోసా సభ సన్నాహకాల్లో భా గంగా వారు సోమవారం పీలేరులోని పలు వురు బీసీ నేతలు, బీసీ సంఘాలను కలిసి ప్రచార వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తున్నామ ని, 56 కార్పొరేషన్ పదవులు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వంలో బీసీ లకు ప్రయోజనం శూన్యమన్నారు. కేవలం పేపర్ మీద కార్పొరేషన్లు సృష్టించి నిధులు, విధులు ఇవ్వకపోవడంతో అవి అలంకార ప్రాయంగా మారాయన్నారు. బీసీలను పట్టిం చుకోని పాపానికి వైసీపీ తగిన మూల్యం చె ల్లించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో బీసీ లకు తగిన ప్రాధాన్యం లభిస్తున్నా సమస్య లు పరిష్కారం కావడం లేదన్నారు. బీసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడంతో పాటు వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకులను సత్కరించుకోవడం కో సం ఆత్మగౌరవ భరోసా సభ ఏర్పాటు చేశా మన్నారు.ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం, అంబేడ్కర్-పూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వ ర్యంలో తిరుపతిలోని ఇందిరా మైదానంలో 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే సభలో అన్నమయ్య జిల్లాలోని బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ నాయకుడు ఆల్‌మెన్ రాజు, పాల ఏకిరి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మురళీ, జిల్లా బీసీ అధ్యక్షుడు నాగరాజు, జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు యాదగిరి, పీలేరు నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షుడు రామస్వామి, వడ్డెర రమణ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య


వంశీకృష్ణ

బి.కొత్తకోట, జూన్ 16 (ఆంధ్ర జ్యోతి): క్షణికావేశంలో ఆ యువకుడు తీసుకు న్న నిర్ణయం తల్లితండ్రులకు జీవిత కాల శోకాన్ని మిగిల్చింది. పోలీసు లు తెలిపిన వివరాల మేరకు... బడికాయ ల పల్లెకు చెందిన కాలన్నగారి మలి కార్జున కుమారుడు వంశీకృష్ణ (18) తిరుపతిలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ పూర్తి చేశాడు. చెన్నైలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ తీసు కున్నాడు. ప్రస్తుతం బి.కొత్తకోటలో కంప్యూటర్ శిక్షణకు వెళు తున్నాడు. వ్యవసాయ పనులలో తండ్రికి చేదోడుగా ఉండే వాడు. సోమవారం కుటుంబ సభ్యులతో టమోటా కోతకు వెళ్లి మధ్యాహ్నం దాకా బాక్సులను మోశాడు. అనంతరం కంప్యూ టర్ క్లాస్‌కు వెళ్లా లంటూ ఇంటికి వ చ్చాడు. తలుపునకు గడి యపెట్టుకొని ఫ్యా నుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడు. ఇంటికి వచ్చిన తండ్రి లోపలినుంచి గడియ పెట్టి ఉండటంతో ఇతరు ల సాయంతో తలుపు బద్దలు కొట్టి చూడగా కొడుకు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. తన బిడ్డను ఆ స్థితిలో చూసిన కుటుంబీకులు విలపించారు. సమా చారంతో మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెకు తరలించా రు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నారు. వంశీ మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ఇద్దరు పరార్, ఒకరికి రిమాండ్


ఎర్రచందనం దుంగలు, పట్టుబడిన వ్యక్తితో అటవీ అధికారులు

ఓబులవారిపల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఓబులవారి పల్లె మండల పరిధిలోని కేవీ బావి పరిధిలో 8 ఎర్ర చందనం దుంగలను స్వా ధీనం చేసుకున్నట్లు ఫారెస్ట్ రేంజర్ శ్యామ్‌సుందర్ తెలి పారు. జూలై 14, 15 తేదీ ల్లో కేవీ బావి నార్త్ బీట్ పరిధిలో చైలిమిగుట్టల్లో కూంబింగ్ నిర్వహించగా, వృక్షాలు నరుకుతున్న ముగ్గురిని గుర్తించామని, వారిలో ఇద్దరు పరార్ కాగా ఒకరు పట్టుబడ్డారన్నారు. వారి నుంచి 8 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని, వీటి బరువు 231 కేజీలు ఉండగా విలువ సుమారు రూ.1.13 లక్షలు ఉంటుందన్నారు. పట్టుబడిన వైకోట గ్రామానికి చెందిన కంభం వేములయ్యను కోర్టుకు హాజరుపరచగా రిమాండ్‌కు పంపించారన్నారు. పరారీలో ఉన్న వై.కోట గ్రామానికి చెందిన చావకుల సుబ్రమణ్యం, కొండేటి సుబ్రమణ్యం కోసం గాలిస్తు న్నట్లు తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మహేశ్‌కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌లు జనార్దన్, నాగేశ్వర్‌నాయక్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

కలకడ, జూన్ 16(ఆంధ్రజ్యోతి):పురుగులమందు తాగి ఆత్మ హత్యకు ప్రయత్నించిన వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమ వారం మృతి చెందినట్లు హెచ్‌సీ ముజీబ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ తూర్పువడ్డిపల్లెకు చెందిన వెంకటరమణ గొర్రెలు మేపుకొంటుండగా, అతని భార్య చిన్నమ్మి(62) కూలి పనులు చేసేది. ప్రతి రోజు ఉదయాన్నే పనులకు వెళ్లాల్సి వస్తుండడంతో వంట చేయడం లేదని భర్త మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన చిన్నమ్మి ఈ నెల 13 న పురుగుమందు తాగింది. కుటుంబ సభ్యులు ఆమెను తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్సపొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు హెచ్‌సీ తెలిపారు.

కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మదనపల్లె టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్, బీఎంపీపీ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం బీఎంపీపీ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో రామ సముద్రం మండలం ఏటవాకిలి రోడ్డులో తనిఖీలు చేస్తుండగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న బి.మునస్వామి గౌడ(64) పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి 42 టెట్రాప్యాకెట్ల కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకుని, స్థానిక ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు.

బస్సు ఢీకొని యువకుడికి గాయాలు

ములకలచెరువు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు బస్సు ఢీకొని ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు...స్థానిక ఉమాశంకర్‌రెడ్డి కాలనీకి చెందిన రాళ్లపల్లి రెడ్డి ముబారక్(24) రోడ్డు దాటుతుండగా ప్రైవేటు బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతనిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు తిరుపతి రూయాకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పీజీఆర్ఎస్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

- అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి


సమస్యలు తెలుసుకుంటున్న అదనపు ఎస్పీ వెంకటాద్రి

రాయచోటి టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశిం చారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయం లో సోమవారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి జిల్లా నలు మూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నా రు. ప్రధానంగా కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, అత్తారింటి వేధింపులు, భూవివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ప్రేమ పేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యా దుదారులు విన్నవించుకోగా వారి సమస్య లపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్టపరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యల నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేని వారు వారి పరిధిలోని పోలీసు స్టేషన్‌లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆయన సూచించారు.

'జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి'

- రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్

రాయచోటి టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): జిల్లాతోపాటు రాయచోటి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్లు కేటాయించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. రాయ చోటిలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అధ్యక్షతన సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాటా డుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతు న్నా ఇంత వరకు జిల్లా అభివృద్ధి శూన్యమన్నారు. నాటి పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో రాయచోటి నియోజకవర్గం మీదుగా వెళ్లే కడప-బెంగళూరు రైల్వే లైను అలైన్‌మెంట్ మార్చారన్నారు. ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏమీ సాధించలేకపోయా రన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. తద్వారా గల్ఫ్ దేశాలకు వలస వెళుతున్న యువతకు స్థానికంగానే ఉపాధి దొరుకుతుందన్నారు. ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు రామాంజు లు మాట్లాడుతూ రాయచోటి ప్రాంతంలోని రైతాంగానికి వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నీరు అందించాలన్నారు. సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లాలో టమోటా ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేస్తే రైతులను ఆదుకున్నట్లు అవుతుందన్నారు. అంబేడ్కర్ సేన నాయకులు పల్లం తాతయ్య మాట్లాడుతూ హంద్రీ-నీవాకు అంతర్భాగమైన వెలిగల్లు, శ్రీనివాస పురం ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి నీరు అందించాల న్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర, ఎలక్ట్రికల్ అసోసియేషన్ నాయకులు అస్లం, సహారా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జక్కల వెంకటేశ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వడ్లమూడి హరినాథనాయుడు, అహ్మద్ అలీఖాన్, సురేంద్ర, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

బలిజ రిజర్వేషన్ పోరాట యాత్రకు ఘనస్వాగతం


నానా ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న తోట వెంకట్ తదితరులు

రాజంపేట, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో బలిజలకు రిజర్వేష న్ కల్పించాలని కోరుతూ ఒంగోలు కాపు యువనేత నాసా ప్రసాద్ తిరుపతి జిల్లా కాళహస్తికి చెందిన కేటీటీ రాఘవయ్య తదితరులు చిత్తూరు నుంచి సాగిస్తున్న పాదయాత్ర సోమవారం రాజంపేటకు చేరుకుంది. రాజంపేటకు చెందిన బలిజ యువనేత తోట వెంకట్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఉద్యమ నేతలకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాసా ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునా యుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం బలిజలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని పునరుద్ధరిం చాలన్నారు. చిత్తూరు నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర నెల్లూ రు, వెంకటగిరి, రాపూరు, చిట్వేలి మీదుగా అన్నమయ్య జిల్లా రాజంపేటకు చేరుకుందన్నారు. రాష్ట్రంలో కాపులు, బలిజలు, తెల గలు 50 శాతం ఉన్నారని, గతంలో తమకు కేటాయించిన రిజర్వే షన్లు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తమ పాద యాత్ర అమరావతికి చేరుకుని అక్కడ ముఖ్యమంత్రి, ఉప ముఖ్య మంత్రికి వినతిపత్రాలు ఇస్తామన్నారు. రిజర్వేషన్లు పునరుద్ధరించే వరకు తమ ఉద్యమాన్ని ఆపమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ సంఘం నేత చిట్వేలికి చెందిన మస్తాన్‌రాయ ల్, రాజంపేట యువ నేత తోట వెంకట్, ఊటుకూరు యువనేత నామా నరసింహ, జవ్వాజి సాయి, కుసులూరు హరికృష్ణ, ఆనం దాల సన్ని, రమేష్ పాల్గొన్నారు.

ధరాపాతం..!

- వేసవిలోనే వర్షాలు..
- ఊజీ ఈగతో నాణ్యత తగ్గిన కాయలు
- నష్టాల్లో మామిడి రైతులు


తోటలోనే వదిలేసిన మామిడి కాయలు

పెద్దమండ్యం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): వేసవి పూర్తి కాకుండానే వర్షాలు కురవడంతో మామిడి కాయల్లో నాణ్యత లోపించింది. పండుఈగ ఆశించడంతో కాయలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. దీనికి తోడు ఎగుమతులు లేకపోవడంతో ధర పడిపోవడం గోరుచుట్టుపై రోకటిపోటులా మారింది.

తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్దమండ్యం మండలంలో 600 హెక్టార్లు, బి కొత్తకోట మండలంలో 110, ములకలచెరువు మండలంలో 100, తంబళ్లపల్లి మండలంలో 120, కురబలకోట మండలంలో 112 హెక్టార్లల్లో మామిడి తోటలు ఉన్నాయి. ఈ ఏడాది రైతులు ఆశించిన స్థాయిలోనే దిగుబడులు వచ్చాయి. కానీ, హఠాత్తుగా వర్షాలు కురవడంతో ఊజీ ఈగ సోకి నాణ్యత దెబ్బతినింది. దీంతో ధర 50 నుంచి 60 శాతం పతనమైందని రైతులు వాపోతున్నారు. వర్షం రాక ముందు బేనీషా రకం మామిడి టన్ను రూ. 40 వేలు, ఇమాంపసంద్ రూ.85 వేలు, ఖాదర్ రూ.40 వేలు ఉండగా, ప్రస్తుతం సగానికి సగం పడిపోయినట్లు రైతులు చెబుతున్నారు. జ్యూస్‌కు వాడే మామిడి రకాలు టన్ను రూ. 6 వేలు నుంచి 8 వేల పలుకుతున్నాయి. ఈ రకం కాయల కొనుగోలుకు ప్రభుత్వం అను మతులు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ధరలు భారీగా పడిపోవడంతో పలువురు రైతులు మామిడి కాయలు కోయకుండా తోటల్లోనే వదిలేసినట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

వర్షంతో నష్టపోయాం

వేసవి పూర్తికాకుండానే వర్షం కురవడంతో ఊజీ ఈగ పడి మామిడి కాయల్లో నాణ్యత లోపించింది. ధర కూడా బాగా తగ్గిపోయింది. ఏప్రిల్ నెలలో పలికిన ధరల్లో సగం కూడా ప్రస్తుతం లేదు. దీంతో తీవ్రంగా నష్టం వచ్చింది.

- సుదర్శన్‌రెడ్డి, రైతు, గురివిరెడ్డిగారిపల్లి

వ్యాపారం బాగా తగ్గింది

మామిడి కాయలు మార్కెట్‌కు రాకపోవడంతో వ్యాపారం బాగా తగ్గింది. నాణ్యత లేకపోవడంతో ఎగుమతులు కూడా లేవు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 45 శాతం కూడా వ్యాపారం కాలేదు. పల్లెకు వెళ్లినా నాణ్యమైన మామిడి కాయ లు దొరకడంలేదు.

- మైనుద్దీన్, వ్యాపారి, మదనపల్లి

డీపీఆర్వో పురుషోత్తం సేవలు మరువలేనివి


డీపీఆర్వో పురుషోత్తంను సత్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి (కలెక్టరేట్) జూన్ 16: డీపీఆర్ఓ పురుషోత్తం నంద్యాల జిల్లాకు బదిలీపై వెళుతుండడంతో సోమవారం సాయంత్రం కలెక్టర్ ఆయనను సత్కరించారు. అనంత రం ఆయన మాట్లాడుతూ డీపీ ఆర్వో పురుషోత్తం సేవలు మరువ లేనివని అన్నారు. ప్రభుత్వానికి ప్రజ లకు మధ్య వారధిలా ఉంటూ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను పత్రికల ద్వారా ప్రజలకు అందించే విధానంలో ఆయన శైలి అద్భుతంగా ఉంటుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నదియాదేవి, డీఆర్ఓ మధుసూధన్‌రావు, సమాచార శాఖ సిబ్బంది,మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పురుగు పట్టిన బియ్యంతో పిల్లలకు భోజనం

కలకడ, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కలకడ ఆదర్శ పాఠశాల్లో పురుగుపట్టిన బియ్యంతో భోజనం వండుతున్నారని ఆ పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్‌నాయుడు ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుంటే అందుకు భిన్నంగా మూడు నెలల క్రితం సరఫరా చేసిన బియ్యంతో అన్నం చేసి వడ్డిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ మలాం షావలి దృష్టికి తీసుకెళ్లగా ముందు సరఫరా చేసిన బియ్యం అయిపోగానే కొత్త బియాన్ని వాడాలని సూచించినట్లు తెలిపారు. ఇదంతా చూస్తుంటే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కొందరు చూస్తున్నారని తెలిపారు.

'ఈ తహసీల్దారు మాకొద్దు'


తంబళ్లపల్లె, జూన్ 16(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక పేదలకు చెందాల్సిన భూములను పక్క జిల్లాకు చెందిన అగ్రకుల భూ స్వాములకు దోచి పెట్టిన తహసీల్దారు శ్రీనివాసులు తమకొద్దని, వెంటనే బదిలీ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అంజినప్ప డిమాండ్ చేశారు. సోమవారం తంబళ్లపల్లె తహసీల్దారుగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించడంతో భారత కమ్యూనిస్టు పార్టీ, సీపీఐ, రైతు సంఘాల నాయకులు ఈ అవినీతి తహసీల్దారు మాకొద్దని నినాదాలు చేస్తూ రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ములకలచెరువు తహసీల్దారుగా శ్రీనివాసులు పనిచేస్తున్నపుడు గూడుపల్లె గ్రామంలోని స్తోత్రియం భూములను పక్క జిల్లాకు చెందిన అగ్రకుల భూ స్వాములకు దోచిపెట్టి పేదలకు అన్యాయం చేశాడన్నారు. గతంలో తహసీల్దారు చేసిన అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు తంబయ్యశెట్టి, నిజాముద్దీన్, సుబ్బన్న, రమణప్ప, ఉత్తన్న, రెడ్డప్ప, నరసింహులు, అమరావతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ 'తల్లికి వందనం'


వినతులు స్వీకరిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, జూన్ 16 (ఆంధ్ర జ్యోతి): నియోజకవర్గంలోని అర్హులంద రికీ తల్లికి వందనం వర్తించేలా చూ స్తానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహించి తల్లికి వందనం కింద నగదు జమకాని అర్హుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 5వ తేదీలోగా నగదు జమ కాని అర్హులు సంబంధిత పత్రాలను సచివాలయాల్లో సమర్పించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేవీ రమణ, మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, మాజీ ఎంపీపీ సిగి నరసిం హులు, మాజీ వైస్ఎంపీపీ నరసింహారెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తల్లికి వందనం అందని వారికోసం దరఖాస్తు ఫారం


గ్రామ - వార్డు సచివాలయము
ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం

కలికిరి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): సాంకేతి క కారణాలతో తల్లికి వందనం నిధులు మంజూరు కాకుండా అనర్హుల జాబితాలో చేరిన వారు సవరణలు చేసుకునేందుకు అవసరమైన దరఖాస్తు ఫారంను ప్రభు త్వం విడుదల చేసింది. దీనిలో అన్ని వివ రాలను నమోదు చేసి ఆయా సచివాల యాల్లో సమర్పించాలని అధికారులు సూ చించారు. ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేసిన దరఖాస్తులను సచివాలయాల్లో అందజేయాలని కోరారు. పూర్తి స్థాయి పరిశీలన అనంతరం అర్హులుగా తేలిన వారందరికీ జూలై 5 న ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. కుటుంబంలో నాలుగు చక్రాల వాహనం ఉన్నవారు, సరైన ఆదాయ ధ్రువీకరణపత్రం లేకపోవడం, 300 యూనిట్లకు మించి విద్యుత్ వినియోగం, కుటుంబంలో రూ.12000లకు మించి జీతం పొందుతున్న వారు, 10 ఎకరాలకన్నా అధికంగా మెట్ట భూమి ఉన్నవారు, కుటుంబంలో ఆదాయ పన్ను చెల్లిస్తున్న సభ్యులుండటం అనర్హతకు కారణాలని చెబుతున్నారు. వీటన్నిటినీ తగిన ఆధారాలతో తిరస్కరిస్తూ తిరిగి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పథకాన్ని వర్తింపజేస్తారని చెబుతున్నారు.

కౌలు రైతుల కష్టాలు తీరేనా..

- కౌలు కార్డుల జారీలో నిర్లక్ష్యం
- పంట రుణాలు అందక అగచాట్లు
- విత్తన రాయితీలు పొందలేక...
- ప్రభుత్వ స్పందన కోసం ఎదురు చూపులు

కమలాపురం రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఏడాదంతా కష్టపడి వ్యవసాయం చేసినా కౌలు రైతులకు ప్రతి ఫలం దక్కడం లేదు. కౌలు సహా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇంత వెచ్చించినా ప్రకృతి విపత్తులతో పంట చేతికి రాని సందర్భాలే ఎక్కువ. దీంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం జారీ చేస్తున్న సీసీఆర్ కార్డులు కార్డులు అందక అవస్థలు పడుతున్నారు.

ఖరీఫ్ సీజను ప్రారంభమైంది. దుక్కులు దున్నడం, పొలాలకు పశువుల ఎరువు తరలించడం, పంట వ్యర్థాలను శుభ్రం చేసుకోవడం తదితర పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. వర్షం వస్తే పంటలు సాగు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో కౌలు రైతులకు కౌలుకార్డుల ఆధారంగా పచ్చిరొట్ట విత్తనాలు, వరి విత్తనాలను రాయితీపై అందిస్తారు. పంట రుణాలకు కార్డులు తప్పనిసరి. ఇన్ని రకాల ప్రయోజనాలు ఉన్నందున కౌలుకార్డుల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. వారికి ఎల్ఈసీ ఇవ్వాలి. ఇందుకు మే నెలలో ప్రక్రియ ప్రారంభించి జూన్ నెల మొదటి వారానికి కార్డులు అందజేయాల్సి ఉంటుంది.

మొదలు కాని కౌలుకార్డుల జారీ

పెట్టుబడి సాయం, పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి నష్టపరిహారం లేదా ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా, పంట రుణం ఇలా ఏది వర్తించాలన్నా సీసీఆర్ కార్డు ఉండాలి. ఈ కార్డు ఉంటేనే కౌలు రైతులకు అర్హత ఉంటుంది. అయితే కౌలుదారులకు కీలకమైన కౌలుకార్డుల జారీ ప్రక్రియ ఇప్పటికీ కాలేదు. మరోవైపు వ్యవసాయ అధికారులు పంటల విత్తనాల పంపిణీ ప్రారంభించడంతో కౌలుదారులు ఆందోళన చెందుతున్నారు. 50శాతం రాయితీ

కౌలు రైతుల ఎంపిక ప్రారంభించాం

కమలాపురం వ్యవసాయ డివిజను పరిధిలో ఐదు మండలాలు ఉన్నాయి. ఇందులో 1124 మంది కౌలు రైతుల ఎంపిక ప్రారంభించామని వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా ఈ కార్య క్రమాన్ని చేపట్టాం. కమలాపురం వ్యవసాయ డివిజను పరిధిలో కమలాపురం మండలం 255 మంది, వల్లూరు మండలం 170 మంది, వీఎన్‌పల్లె మండలం 193 మంది, ఎర్రగుంట్ల మండలం 506 మంది కౌలు రైతుల ఎంపిక చేపట్టామన్నారు. వీరికి కౌలు కార్డులు తహసీల్దారు జారీ చేస్తారు.

\- నరసింహారెడ్డి, ఏడీఏ, కమలాపురం



అన్నదాత సుఖీభవ కోసం ఈకేవైసీ చేసుకుంటున్న రైతులు

అందిస్తూ పచ్చిరొట్ట విత్తనాలు కార్డులు లేనిదే అందుకోవడానికి సాధ్యంకాదు. సొంత పొలం సాగుచేసుకుంటూ మరికొంత పొలం కౌలుకు తీసుకుని సాగు చేసేవారు నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నారు. మొత్తం పంట రుణాల్లో కౌలు రైతులు పది శాతం ఇవ్వాల్సిందేనని జిల్లా యంత్రాంగం బ్యాంకర్లకు ఆదేశిస్తున్నా ఆచరణలో అమలు కావడంలేదు.కౌలు రైతుల కష్టాలపై కూటమి ప్రభుత్వం అయినా స్పందిస్తుందని ఎదురు చూస్తున్నారు.

ఆలస్యం అయితే రాయితీ రాదు

కార్డుల జారీ ఆలస్యమయితే రాయితీ విత్తనాలుతో పాటు ఇతర పథకాలు రావని కౌలు రైతులు చెబుతున్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే కౌలుకార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జూన్ నెలాఖరులోపు కార్డులు జారీ చేసే సాగు ఉత్పాదకాలు కౌలుదారులకు అందేలా చూస్తామని వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ అధికారులు చెబుతున్నారు.

ఉన్నత విద్యను నిర్లక్ష్యం చేసిన వైసీపీ, కూటమి ప్రభుత్వాలు : తులసిరెడ్డి

వేంపల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యను వైసీపీ, కూటమి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార పతినిధి తులసిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బడుగు, బలహీన వర్గాల విద్యా ర్థులకు ఉన్నత ఉన్నత విద్యనందించాలనే ఉద్దేశ్యంతో 2008లో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభు త్వం ఉన్నత విద్యలో ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలను ప్రవేశపె ట్టిందన్నారు. ఈ పథకాల ద్వారా కొన్ని లక్షల మంది పేద విద్యా ర్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగంతో ఉన్నత ప్రమాణాలతో జీవిస్తున్నారన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక పథకాలకు పేర్లు మార్చి విద్యా దీవెన, వసతి దీవెన అనిపేర్లు పెట్టిందన్నారు. అంతేకాకుండా ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీవిద్యార్థులకు పై రెండు పథకాలు వర్తించ వని 2.12.2020న జీఓ 77ను జారీ చేసిందన్నారు. దీని వలన లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గత జీఓ 77ను రద్దు చేయలేదు, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలకు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ డబ్బులు చెల్లించలేదన్నారు. కోర్సు పూర్తయినప్పటికి విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేని పరి స్థితి ఉందన్నారు. వెంటనే ఫీజురీయింబర్స్‌మెంట్‌కు ఉన్న రూ.4200 కోట్లు, స్కాలర్‌షిప్‌కు ఉన్న రూ.2200 కోట్ల బకాయిలను వెంటనే చెల్లిచాలని డిమాండ్ చేశారు. దీంతో పాటు గత ప్రభుత్వ నిర్వాకంతో సర్టిఫికెట్ పొందలేని పరిస్థితిలో ఉన్న వైఎస్సార్ ఆర్కిటెక్చర్ విద్యాలయ విద్యార్థుల సమస్య పరిష్కరించాలని కోరారు. 2020లో గత వైసీపీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాన్ని స్థాపించి నప్పటికి డిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఆర్కి టెక్చర్ నుంచి అనుమతి పొందలేద న్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

ఇత్తడి పరిశ్రమను ఆదుకుంటాం : కలెక్టర్



ఇత్తడితో తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఇత్తడి వస్తువులకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందని, ఇత్తడి పరిశ్రమకు నిధులు మంజూరు చేసి ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. మండలంలోని వనిపెంటలో ఇత్తడి పరిశ్రమను ఆయన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌తో కలసి సోమవారం పరిశీలించారు. ఇత్తడి పరిశ్రమ తయారీ చైర్మన్ ఇస్మాయిల్ కార్మికులు తయారు చేసిన వస్తువులను కలెక్టర్, ఎమ్మెల్యేలకు చూపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇత్తడి వస్తువులకు మార్కెట్ లో మంచి గిరాకీ ఉందని, కాని ఇత్తడి పరిశ్రమలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. ఇత్తడి పరిశ్రమతో పాటు, తయారీదారులను కూడా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

ఐసీయల్‌పై ఫిర్యాదు... ఆర్డీవో పరిశీలన



రోడ్డు మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో చిన్నయ్య

ఎర్రగుంట్ల, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): చిలమకూరు ఐసీయల్ కర్మాగారంతో తమకు అనేక సమస్యలున్నాయని చిలమకూరుకు చెందిన ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ విచారణ చేయాలని ఇన్‌చార్జి ఆర్డీవో చిన్నయ్యను ఆదేశించారు. సోమవారం చిలమకూరు ఐసీయల్ వల్ల కలుగుతున్న ఇబ్బందులను పరిశీలించారు. చిలమకూరు ఆర్టీపీపీ రోడ్డులో ఐసీయల్ మైన్స్‌కు భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో రోడ్డు గుంతలమయ మైందని, ఐసీయల్ కర్మాగారం భూమి చుట్టూ కంచె వేయక పోవడంతో అడవి పందులు పంటలను నాశనం చేస్తున్నాయని, ఐసీ యల్ మైన్స్ వల్ల ఇళ్లు భారీగా దెబ్బతింటున్నాయని తదితర సమ స్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారు. దీంతో కలెక్టర్ పులివెందుల ఆర్డీవో చిన్నయ్యను పరిశీలించి రిపోర్టు పంపాలని ఆదేశించడంతో సోమవారం తహసీల్దార్ శోభన్‌బాబు తదితరులతో కలిసి పరిశీ లించారు. ఇక్కడ సమస్యలపై కలెక్టర్‌కు నివేదిక పంపిస్తామని తెలిపారు.

వంతెన పనుల పరిశీలన



వంతెనను పరిశీలిస్తున్న అధికారులు

వీరబల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పుల్లగూర గండి వద్ద, గండికోట కస్బా ప్రాంతంలో మాండవ్యనదిపైన ఏర్పాటు చేసిన వంతెనల పనులను సోమవారం ఆర్‌అండ్‌బీ చీఫ్ ఇంజనీరు నయీముల్లా పరిశీలించారు. అధికారులను అడిగి పనుల నాణ్యతను తెలుసుకున్నారు. ఈ వంతెనల నిర్మాణంతో వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు పడే కష్టాలు తొలగిపోయాయన్నారు. ఈ వంతెనలు లేని సమయంలో మాండవ్యనది ప్రవహిస్తే అటు వైపు ఉన్న ప్రజల రాకపోకలు జరిగేవి కాదన్నారు. ఈ వంతెనల నిర్మాణంతో ప్రస్తుతం అక్కడి ప్రజలకు కష్టాలు తీరి రవాణా సౌకర్యం సులభంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కడప ఎస్ఈ చంద్రశేఖర్, డీఆర్ఈవో సహదేవరెడ్డి, ఏఈలు బ్రహ్మారెడ్డి, కుమార్‌బాబు, కాంట్రాక్టర్లు నాగూర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

ఏసీఏ అండర్-19 మెన్ వన్డే క్రికెట్ విజేత కడప

కడప స్పోర్ట్స్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్-19 మెన్ వన్డే అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలలో కడప జట్టు విజేతగా నిలిచింది. పోటీలో కడప జట్టుతో పాటు చిత్తూరు, నెల్లూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల జట్లు తలపడ్డాయి. ప్రతి జట్టు నాలుగేసి మ్యాచ్‌లు ఆడగా.. కడప జట్టు ఆడిన నాలుగింటిలో విజయం సాధించి 16 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రసానంలో నిలిచింది. చిత్తూరు జట్టు మూడు మ్యాచ్‌లలో విజయం సాధించి 12 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. నెల్లూరు, అనంతపురం, కర్నూలు జట్లు ఒకే ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించి 4 పాయింట్లతో మూడో స్థానాలతో సరిపెట్టుకున్నాయి. చివరిగా సోమవారం ఆడిన మ్యాచ్‌ల వివరాలిలా......

8 వికెట్లతేడాతో చిత్తూరు జట్టు విజయం

కేఎస్ఆర్ఎం మైదానంలో చిత్తూరు-కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్‌నెగ్గిన కర్నూలు జట్టు బ్యాటింగ్‌కు దిగి 21.4 ఓవర్లలో కేవలం 81 పరుగులకే ఆలౌట్ అయింది. బౌలింగ్ విభాగంలో చిత్తూరు జట్టు బౌలర్ ధనుష్‌రెడ్డి 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు 15.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 84 పరుగులు చేసి విజయం సాధించింది. ఇందులో పి.వరుణ్ 50 పరుగులు చేశారు.

కడప జట్టు ఘన విజయం

ఏసీఏ క్రికెట్ మైదానంలో కడప-అనంతపురం జట్ల మధ్య జరిగింది. టాస్ నెగ్గిన అనంతపురం జట్టు బ్యాటింగ్‌కు దిగి 43.4 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం కడప జట్టు కేవలం 15.1 ఓవర్లలో 132 పరుగులు చేసింది. ఇందులో రోహిత్ వర్మ 90 పరుగులు చేయడం విశేషం. దీంతో కడప జట్టు ఏకంగా 10 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఎస్టీ వర్గీకరణతోనే యానాదులకు న్యాయం



కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న యానాదులు

కడప మారుతీనగర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మిగతా కులాలతో సమానంగా యానాదులు ఎదగాలంటే ఎస్టీ వర్గీకరణతోనే సాధ్యం అవుతుందని యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి చిన్న పెంచలయ్య అన్నారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన ఎస్టీ వర్గీకరణ అమలయ్యేలా చేయ డంతో పాటు యానాదుల అభివృద్ధికి వీలుగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట యానాది రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కమిటీ అధ్యక్షుడు నీలం సురేంద్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పది లక్షల మంది యానాదులు ఉన్నారని అన్నారు. గిరిజన తెగలో అత్యధిక జనాభా గల యానాదులు అనాధిగా అన్ని రంగాలలో వెనుకబాటుతనంతోనే మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ వలే ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు విద్య, వైద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు. ధర్నా అనంతరం జేకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సమితి నాయకులు బ్రహ్మయ్య, అంకమ్మ రావు, ఎం.చెంచయ్య, కె.ఎం.మల్లికార్జున రావు, దుర్గాప్రసాద్, శ్రీనివాసులు, శివశంకర్, సుధాకర్, పాటు పలువురు యానాదులు పాల్గొన్నారు.

గండికోటలో యోగా దినోత్సవానికి స్థల పరిశీలన



గండికోటలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జేసీ అదితిసింగ్

జమ్మలమడుగు, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): గండికోటలో ఈనెల 18వ తేదీ బుధవారం యోగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం సాయంత్రం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దారు శ్రీనివాసుల రెడ్డి తదితరులు స్థల పరిశీలన చేశారు. యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని 18వ తేదీ ఉదయం ఏడు గంటలకు జమ్మలమడుగు ప్రాంతం నుంచి విద్యార్థులు, ఇతరులు దాదాపు అయిదు వేల మంది యోగాలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గండికోటలో అభివృద్ధి పనులు, తదితర వాటికి సంబంధించి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని. ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఆమె తెలిపారు. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం



సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు చంద్రబాబు ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేశా రని, ప్రతి ఒక్క హామీ అమలు చేసేందుకు నిరంతరం ప్రజలపక్షాన పోరాడుతామని ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కడప నగరం మేడా కన్వెన్షన్ హాల్‌లో వైసీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెటడమే చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. కూటమి పాలనలో అప్పుతప్ప అభివృద్ధి లేదన్నారు.

వైసీపీ జిల్లా అధ్యక్షుడు జి.రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏడాది పాలనలో అప్పు తప్ప పాలన, అభివృద్ధి లేదన్నారు. తల్లికి వందనం పథకంలో భారీగా కోతలు విధించారన్నారు. ఏడాది కూటమి పాలన పూర్తిగా విఫలం చెందిందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలనకాదు అసలు పాలనే లేదని విమర్శించారు. అనంతరం కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపుతూ పుస్తకా విష్కరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట శాసన సభ్యుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాష, మాజీ ఎమ్మెల్యేలు రాచ మల్లు శివప్రసాద్‌రెడ్డి, రఘురామిరెడ్డి, కమలాపురం ఇన్‌చార్జి నరేన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, రామసుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఎస్‌బీఐ చోరీ కేసులో ముగ్గురికి రిమాండ్

చెన్నూరు, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): చెన్నూరు ఎస్‌బీఐలో ఈ ఏడాది ఏప్రిల్ 13న జరిగిన చోరీ కేసులో ముగ్గురికి రిమాండ్ విధించినట్లు సీఐ క్రిష్ణారెడ్డి తెలిపారు. చెన్నూరులో సోమవారం ఆయన మాట్లాడుతూ ఏప్రిల్ 13న తెల్లవారుజామున గుర్తు తెలియని వ్యక్తులు ఎస్‌బీఐ ప్రధాన గేటు తాళం పగలగొట్టి బ్యాంకులో రూ.30వేలు చోరీ చేశారని తెలిపారు. బ్యాంకుకు సమీపంలో ఉన్న సీసీ ఫుటేజీ ద్వారా నిందితులను గుర్తించామని తెలిపారు. వీరిలో కర్ణాటక రాష్ట్రం హుబ్లి జిల్లాకు చెందిన నాయ కర్‌నగరకు చెందిన బసవ రాజు (28), గలత్‌జిల్లా గజేంద్రఘడ్‌కు చెందిన సంజీవప్ప (29), యల్లప్ప (22) అనే ముగ్గురు వ్యక్తులు పట్టుబడ్డారన్నారు. అంతకుముందు వీరు ఖాజీపేటలో చోరీకి పాల్పడటంతో గత నెల 24న ఖాజీపేట పోలీసులు వీరిని అరెస్టు చేశారన్నారు. చెన్నూరులో జరిగిన దొంగతనానికి సంబంధించి ఇదే వ్యక్తులను తాము అదుపులోకి తీసుకుని రిమాండు విధించామన్నారు. ఈ చోరీ ఘటనలో ఆరుగురు ఉన్నట్లు తమ విచారణలో తేలిందన్నారు. ఇప్పటికి ముగ్గురిని అరెస్టు చేశామని, మరో ముగ్గురు పరారీలో ఉన్నారని సీఐ తెలిపారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య



షేక్ షబ్బీర్ (ఫైల్)

కడప క్రైమ్ జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కడప నగరం సాయిపేటకు చెందిన యువకుడు అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల మేరకు షేక్ షబ్బీర్ (33) చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి అలవాటు పడి అప్పులు చేశాడు. అయితే అప్పుల బాధ భరించలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి అన్న షేక్ అన్సర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించినట్లు తెలిపారు.

టిప్పర్ దొంగల అరెస్టు



టిప్పర్ దొంగలతో డీఎస్పీ రాజేంద్రప్రసాద్, సీఐ రమణారెడ్డి

మైదుకూరు రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మైదుకూరు పట్టణంలోని కూడలిలో సోమవారం టిప్పర్ దొంగతనం చేసిన దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో డీయస్పీ రాజేంద్రప్రసాద్ వివరాలు తెలిపారు. టిప్పర్ యజమాని సాంబశివారెడ్డి వద్ద దేసిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి డ్రైవర్‌గా పనిచేసే వాడు. సాంబశివారెడ్డి డ్రైవర్‌కు రూ.29 వేలు కూలీ డబ్బులు ఇవ్వలేదనే నెపంతో ఈశ్వర్‌రెడ్డి తన స్నేహితులైన వేమిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పోరెడ్డి రామసుబ్బారెడ్డిలతో కలిసి టిప్పర్‌ను దొంగతనం చేశారు. గుంటూరుకు తీసుకెళ్లి విడిభాగాలు చేసి అమ్మి సమానంగా డబ్బులు పంచుకోవాలని వెళుతున్నారు. ఈ సమాచారం తెలియడంతో మైదుకూరు కూడలి వద్ద అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. నిందితులను సీఐ రమణారెడ్డి సిబ్బంది ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారని డీఎస్పీ అభినందించారు. కానిస్టేబుల్స్ శివగణేష్, తిరుమలయ్యలకు డీఎస్పీ రాజేంద్ర ప్రసాద్ క్యాష్ రివార్డును అందచేశారు.

గోటూరులో అరుదైన పుట్టగొడుగు లభ్యం



పులివెందుల, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): తొండూరు మండలంలోని గోటూరు గ్రామంలో 1.3 కేజీల బరువు ఉన్న అరుదైన పుట్టగొడుగు లభ్యమైంది. సోమవారం గోటూరు గ్రామానికి చెందిన గంగాధర్ అనే రైతు పొలంలో ఈ పుట్టగొడుగు కనిపించింది. దీన్ని గ్రామంలో చూపించగా.. అల్లం పుట్టగొడుగుగా పిలుస్తారని కొందరు చెప్పినట్లు ఆ రైతు వివరించారు. ఈ పుట్టగొడుగు పూర్తిగా ప్రకృతి సిద్ధంగానే తన పొలంలో మొలిచిందని రైతు అంటున్నారు. కాగా, ఈ పుట్టగొడును తొండూరు తహసీల్దార్ కార్యాలయానికి తీసుకెళ్లగా.. తహసీల్దార్ రామచంద్రుడుతో పాటు మిగిలిన అధికారులు ఆశ్చర్యంగా తిలకించారు.

సుండుపల్లి తహసీల్దారుగా మహబూబ్‌చాంద్


బాధ్యతలు స్వీకరిస్తున్న మహబూబ్‌చాంద్

సుండుపల్లి, జూన్16(ఆంధ్రజ్యోతి): సుండుపల్లి తహసీల్దారుగా మహబూబ్‌చాంద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేసిన దైవాదీనం రాయచోటి కలెక్టరు కార్యాలయానికి బదిలీ అయ్యారు. బాధ్యతలు స్వీకరించిన తహసీల్దారుకు సుండుపల్లి రెవెన్యూ ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలికారు. అలాగే డిప్యూటీ తహసీల్దారు అస్లాంబాషా కేవీపల్లికి బదీలి కాగా అక్కడ పనిచేస్తున్న వినీత్‌కుమార్ రెడ్డి సుండుపల్లికి రానున్నారు. ఆర్ఐ శ్రీనివాసులు నాయక్ సంబేపల్లి మండలానికి బదిలీ కాగా నందలూరు ఆర్ఐ జ్యోతిమయి సుండుపల్లికి రానున్నారు. మండల సర్వేయరు వెంకటసుబ్బయ్య రాజంపేటకు బదిలీ అయ్యారు. వీరబల్లి సర్వేయరు సులోచన సుండుపల్లికి బదిలీ అయినట్లు అధికారులు తెలిపారు.

పశువైద్యాధికారిగా రవికుమార్


బాధ్యతలు స్వీకరిస్తున్న పశువైద్యాధికారి రవికూమార్

సుండుపల్లి మండల పశువైద్యాధికారిగా రవికూమార్ సోమవారం పింఛా పశువైద్యశాలలో బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి ప్రభుత్వం ఎంతో కృషి చేస్తోందన్నారు. ప్రభుత్వ పథకాలను రైతులకు వివరించి, అందుబాటులో ఉండి పశువైద్య సేవలు అందిస్తానన్నారు. అలాగే రాయవరం పశువైద్యశాలకు వైద్యాధికారి రావాల్సి ఉంది.

కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలి

సుండుపల్లి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): వీఆర్ఏల కనీస వేతనం రూ.21 వేలు ఇవ్వాలని సోమవారం వీఆర్ఏలు తహసీల్దారు మహబూబ్‌చాంద్‌కు వినతిపత్రం అందజేసినట్లు వీఆర్ఏల సంఘం మండల అధ్యక్షుడు నాగారాజు తెలిపారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం ఎదుట ఆంధ్రప్రదేశ్ రెవెన్యూ సహాయకుల సంఘం ఆదేశాల మేరకు నిరసన తెలిపామన్నారు. అర్హత ఉన్న వీఆర్ఏలను వీఆర్వోలుగా పదోన్నతి కల్పించాలన్నారు. డీఏలను కొనసాగించాలన్నారు.

చంద్రబాబు పాలన భేష్

సిద్దవటం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి పాలన భేష్ అని విద్యార్థుల తల్లిదండ్రులు కొనియాడారు. సోమవారం టక్కోలి సచివాలయ ప్రాంగణంలో సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ లక్ష్మీదేవి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు కుటుంబంలో ఎంతమంది పిల్లలు ఉన్నా వారి తల్లుల ఖాతాలో ఒక్కొక్కరికి రూ.13 వేలు జమ చేశారన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి, పంచాయతీ కార్యదర్శి శివయ్య, మాజీ వీఆర్వో మునిరెడ్డి, ఓబుల్‌రెడ్డి, చంద్రఓబుల్‌రెడ్డి, శంకర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

విధి నిర్వహణలో విఫలం

ఒంటిమిట్ట, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఒంటిమిట్ట పంచాయతీ సెక్రటరీ సుధాకర్ విధి నిర్వహణలో పూర్తిగా విఫలమయ్యారని జిల్లా అధికారులకు ఫిర్యాదు చేసినట్లు రాష్ట్ర కార్పొరేషన్ మాజీ డైరెక్టర్ కొమరా వెంకటనరసయ్య తెలిపారు. సోమవారం కడపలోని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు. రాష్ట్ర మంత్రి రాంప్రసాద్‌రెడ్డికి కూడా ఫిర్యాదు చేశానన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలి : ఎస్ఎఫ్ఐ

రైల్వేకోడూరు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కార్పొరేట్ విద్యాసంస్థల దోపిడీని అరికట్టాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి డీవీ రమణ తెలిపారు. సోమవారం ఎస్ఎఫ్ఐ కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యా సంవత్సరం ప్రారంభం అయిన వెంటనే కాట్ బుకింగ్ పేరుతో కార్పొరేట్ విద్యాసంస్థలు వేల రూపాయలు వసూలు చేస్తున్నారన్నారు. ప్రైవేటు విద్యా సంస్థల యాజమాన్యాలు పాఠ్య పుస్తకాలు, యూనిఫాం ఫీజుల పేరుతో పేద, బడుగు, బలహీన వర్గాల తల్లిదండ్రులు వారి పిల్లలను చదివించుకోవడానికి ఎంతో కష్టమైందన్నారు. ఫీజు రెగ్యులేటర్ కమిటీని అమలు చేయించడంలో విద్యాశాఖ అధికారి డాక్టర్ కే.సుబ్రహ్మణ్యం పూర్తిగా విఫలం అయ్యారన్నారు. నూతన మండల అధ్యక్ష, కార్యదర్శులుగా దీవెనకుమార్, లతీఫ్, ఉపాధ్యక్షుడిగా భాను, మదన్‌సాయి, బాలాజీ, సహాయ కార్యదర్శులుగా పూర్ణచంద్ర, శ్రీనివాసులు, సాయిచరణ్, హర్ష, కమిటీ మెంబర్లు గా నితీష్, సునీల్, దిలీప్ పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి రమణ

పాస్ బుక్కులు మంజూరు చేయండి

ఓబులవారిపల్లె జూన్ 16 (ఆంధ్రజ్యోతి) :మంగంపేట లోని మైన్స్ పరిధిలో ఉన్న రైతులకు పాస్ బుక్కులు మంజూరు చేయాలని సోమవారం జిల్లా కేంద్రంలోని ప్రజా ఫిర్యాదుల వేదిక కార్యక్రమంలో వినతిపత్రం అందజేసినట్లు టీడీపీ సీనియర్ నాయకుడు, రాజంపేట పార్లమెంటరీ ఉపాధ్యక్షుడు గునిపాటి చెన్నరాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో పోతల లక్ష్మీనారాయణ, మంగంపేట గ్రామ రైతులు పోతల హనుమయ్య, లావులూరి ధనంజయ్య, లావులూరి దామోదరయ్య, మల్లికార్జున, కొటారు సుబ్రమణ్యం, నారదాసు క్రిష్ణయ్య, పార్ల రాహుల్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతిభ చాటిన విద్యార్థులకు చెక్కులు పంపిణీ


చెక్కును పంపిణీ చేస్తున్న మండల విద్యాశాఖాధికారిణి పద్మజ

సిద్దవటం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : పదో తరగతిలో ప్రతిభ కనబరచిన ఏడుగురు విద్యార్థులకు సోమవారం సిద్దవటంలోని ఎంఈవో కార్యాలయంలో షైనింగ్ స్టార్స్ పురస్కారాలను మండల విద్యాశాఖాధికారిణి పద్మజ అందజేశారు. సిద్దవటం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఎ.పల్లవి, ఎం.ప్రత్యూష, మాధవరం-1 హ్యాపీ కిడ్స్ హైస్కూల్ నుంచి ఎన్.శశికళ, మౌనిక, నలందా హైస్కూల్ నుంచి పి.చంద్రిక, డి.భాగ్యలక్ష్మీ, సాయి, నిత్య ఎంపికయ్యారు. వీరికి ఒక్కొక్కరికి రూ.20 వేల చెక్కులను అందజేశామన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రులు, ప్రధానోపాధ్యాయులు శ్రీరాములు, నలందా కరస్పాండెట్ బాలుగారి వెంకటసుబ్బయ్య, విద్యాశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

బద్వేలు పరిశీలకుడిగా పంతగాని


పంతగాని నరసింహప్రసాద్

రైల్వేకోడూరు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): టీడీపీ బద్వేలు (ఎస్సీ నియోజకవర్గం) టీడీపీ రాష్ట్ర సాంస్కృతిక విభాగం అధ్యక్షుడు పంతగాని నరసింహప్రసాద్‌ను పార్టీ సంస్థాగత ఎన్నికల పరిశీలకుడిగా కేంద్ర పార్టీ కార్యాలయం నియమించినట్లు ఆయన సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా పంతగాని మాట్లాడుతూ పార్టీ తనకు బాధ్యత ఇచ్చిందని, ఇచ్చిన బాధ్యతను సక్రమంగా చేసి పార్టీకి నివేదిక ఇస్తామని తెలిపారు. తప్పుడు నివేదికలు కాకుండా పారదర్శమైన నివేదికలను ఇచ్చి నిజాయితీగా పని చేస్తామన్నారు.

పెనగలూరు ఏపీవో మృతి

పెనగలూరు, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : పెనగలూరు మండలం ఉపాధి హామీ ఏపీవోగా పనిచేస్తున్న కోటపాటి ఉమామహేశ్వర్‌రావు సోమవారం తెల్లవారుజామున మృతిచెందినట్లు కార్యాలయ సిబ్బంది తెలిపారు. ఉమామహేశ్వర్‌రావు అనారోగ్యంతో కొంతకాలంగా తిరుపతిలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో రెండు వారాల నుంచి చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో సోమవారం తెల్లవారుజాముున ఆసుపత్రిలో మృతిచెందినట్లు తెలిపారు. ఇదిలా ఉండగా ఆరు నెలల కిందటే రెండోసారి ఏపీవోగా పెనగలూరు మండలంలో బాధ్యతలు చేపట్టారు. అంతకంటే ముందుగా 2014 నుంచి 18 వరకు ఏపీవోగా పనిచేసే బదిలీపై ఓబులవారిపల్లె మండలానికి వెళ్లారు. అక్కడి నుంచి రైల్వేకోడూరు మండలానికి బదిలీపై వెళ్లి ఐదేళ్లు పూర్తి కావడంతో సాధారణ బదిలీల్లో భాగంగా తిరిగి రెండోసారి ఈ యేడాది పెనగలూరు మండలం ఏపీవోగా పనిచేస్తూ ఆయన మృత్యువాతకు గురయ్యారు.

క్రియాశీలక సభ్యత్వ కిట్లు పంపిణీ

వీరబల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): జనసేన పార్టీ సమన్వయకర్త అతికారి దినేష్ ఆదేశాల మేరకు సోమవారం మండల నాయకులు గుగ్గిళ్ల వెంకటేశ్వర ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వీరబల్లెలో 250 క్రియాశీలక సభ్యత్వ కిట్లను పంపిణీ చేశారు. జన సైనికులు తిమ్మయ్య, వెంకటరమణ, వివేక్, ఫాజిల్ పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు అందించాలి

లక్కిరెడ్డిపల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): చాలీచాలని జీతాలతో కుటుంబ పోషణ కష్టంగా మారిన అంగన్‌వాడీలకు ప్రభుత్వ పథకాలు వర్తింపజేశాయలని ప్రాజెక్టు అధ్యక్షరాలు సుకుమారి సోమవారం తహసీల్దార్ రెడ్డెన్నకు వినతి పత్రం అందజేశారు. కూటమి ప్రభుత్వం అయినా అంగన్‌వాడీల సమస్యలు పరిష్కరించాలన్నారు. నాగవేణి, శ్రీవాణి పాల్గొన్నారు.

ఆలయ నిర్మాణానికి ఆర్థిక సాయం

సంబేపల్లి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): సంబేపల్లి మండలం నారాయణ రెడ్డిగారిపల్లి గ్రామ పంచాయతీ ఎర్రగుంట్ల దళితవాడలో రామాలయ నిర్మిణానికి మండిపల్లి నాగిరెడ్డి మెమోరియల్ ట్రస్టు ద్వారా ఆర్థిక సాయం, సిమెంటు, కడ్డీలు అందజేసినట్లు టీడీపీ నాయకులు మౌర్యారెడ్డి సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా మౌర్యారెడ్డి మాట్లాడుతూ గ్రామంలో అన్ని వసతులు కల్పిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు శేఖర్‌రెడ్డి, నరసింహ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

వేరుశనగ విత్తనకాయలు పంపిణీ


విత్తనకాయలు పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకుడు సిద్దారెడ్డి

సంబేపల్లి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఖరీఫ్ సీజన్‌లో రైతులు వేరుశనగ పంట సాగుచేసేందుకు మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి ఆదేశాల మెరకు సబ్సిడీ ద్వారా విత్తనకాయలు పంపిణీ చేసినట్లు టీడీపీ నాయకులు యువగళం సిద్ధారెడ్డి సోమవారం తెలిపారు. మండలంలోని నాగిరెడ్డిగారిపల్లి గ్రామం సచివాలయంలో సిబ్బందితో కలిసి పంపిణీ చేశామన్నారు. రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు.

ఘనంగా పాలకొండ్రాయుడి సంస్మరణ సభ

రాయచోటి టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రాయచోటి పట్టణం మాసాపేటలోని సుగవాసి రాజారామ్ ఉన్నత పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆధ్వర్యంలో మాజీ ఎమ్మెల్యే, మాజీ ఎంపీ కీర్తిశేషులు సుగవాసి పాలకొండ్రాయుడి సంస్మరణ సభ సోమవారం ఘనంగా జరిగింది. ముఖ్యఅతిథిగా హాజరైన సుగవాసి ప్రసాద్ బాబు మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన రాయచోటిలో విద్యకు సరైన సదుపాయాలు లేనందున తమ పూర్వీకులు అప్పటి ప్రభుత్వ పిలుపుతో ఐదు ఎకరాల స్థలాన్ని ఉచితంగా ఇవ్వడమే కాకుండా రూ.5 లక్షలు విరాళంగా అందజేసి పాఠశాల భవనాలు నిర్మించడానికి సాయం చేశారన్నారు. దీంతో ఎన్నో వేల మంది విద్యార్థులకు నాణ్యమైన విద్య నందించేందుకు తమ తండ్రి సుగవాసి పాలకొండ్రాయుడు పాఠశాల అభివృద్ధికి సహాయ సహకారాలు అందించారన్నారు. రాయచోటి నియోజకవర్గంలో విద్యాభివృద్ధికి తమ తండ్రి చూపిన బాటలోనే అహర్నిశలు కృషి చేస్తానన్నారు. టీడీపీ నేతలు సుగవాసి శ్రీనివాసులు, సుగవాసి విద్యాదర్, సుగవాసి జానకీరామ్, సుగవాసి ఈశ్వరప్రసాద్, సుగవాసి ఆనంద్, సుగవాసి శ్యామ్‌కుమార్, సుగవాసి నాగేంద్ర, కారంశెట్టి గిరి, చింతం గోపాలకృష్ణయ్య, మన్నేరు రామాంజనేయులు, బడిశెట్టి రవి, బండకింద మనోహర్, వాకా వాసు, కొండ్రెడ్డి, సహదేవ, ఉపాధ్యాయులు, తదితరులు పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన వసతిపై హర్షం

సిద్దవటం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు అందించే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన వసతులపై విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. మంగళవారిపల్లె ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వం సమకూర్చే డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన వసతులపై రుచి చూసి హర్షం వ్యక్తం చేశారు. హెచ్ఎం ఎస్వీ రమణయ్య అసిస్టెంట్ టీచర్ శ్రీదేవి, విద్యార్థుల తల్లిదండ్రులు, చిన్నా, మునిరెడ్డి, సుబ్బరాయుడు, కృష్ణయ్య, లక్ష్మీదేవి, వంట ఏజెన్సీ నిర్వాహకులు భవాని పాల్గొన్నారు.

పిల్లలకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులపై చర్యలు


వాహనాల తనిఖీ నిర్వహిస్తున్న ఎస్ఐ మల్లికార్జునరెడ్డి

నందలూరు, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మైనర్లకు వాహనాలు ఇస్తే వారి తల్లిదండ్రులపై చర్యలు తప్పవని ఎస్ఐ మల్లికార్జునరెడ్డి హెచ్చరించారు. సోమవారం సాయంత్రం బస్టాండు కూడలిలో వాహనాల తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ ఎస్పీ విద్యాసాగర్‌నాయుడు ఆదేశాల మేరకు స్పెషల్ డ్రైవ్ నిర్వహించామన్నారు. ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. వాహనదారులు తప్పనిసరిగా సరైన ధ్రువపత్రాలు కలిగి ఉండాలన్నారు. బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవిస్తే తగు చర్యలు ఉంటాయన్నారు. మద్యపానం సేవించి వాహనాలు నడపరాదన్నారు.

తాళ్లపాక నుంచి తిరుపతికి బస్సు సర్వీసు ఏర్పాటు చేయాలి


కలెక్టర్ శ్రీధర్‌కు సమస్యను వివరిస్తున్న కేఎంఎల్ నరసింహ

రాజంపేట, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : తాళ్లపాక నుంచి తిరుపతికి బస్సు సౌకర్యం కల్పించాలని ఆలిండియా నేషనల్ ఓబీసీ ఫ్రంట్ కన్వీనర్ కేఎంఎల్ నరసింహ ప్రజా పరిష్కార కార్యక్రమంలో అన్నమయ్య కలెక్టర్ చామకూరి శ్రీధర్‌కు వినతిపత్రం అందజేశారు. కలియుగదైవం వేంకటేశ్వరస్వామిపై 32 వేల సంకీర్తనలు పాడిన పదకవితా పితామహుడు అన్నమయ్య జన్మస్థలి తాళ్లపాక నుంచి తిరుపతికి బస్సు సౌకర్యం కల్పించాలని కలెక్టర్‌కు వివరించారు. ఇందుకు స్పందించిన కలెక్టర్ వెంటనే ఆర్టీసీ రీజనల్ మేనేజర్‌ను పిలిచి వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

తల్లికి వందనం వర్తింపజేయాలి

రాజంపేట టౌన్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మున్సిపల్ కార్మికుల పిల్లలకు కూడా తల్లికి వందనం పథకం వర్తింపజేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రవికుమార్ పేర్కొన్నారు. ఈ మేరకు సోమవారం ఆయన కమిషనర్ శ్రీనివాసులకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ వారికి తక్షణమే ఈ పథకం వర్తింపజేయాలని కోరారు. మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి పీవీ రమణ, లక్ష్మీదేవి, రమణ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు రెండెకరాల సాగుభూమి ఇవ్వాలి

గాలివీడు జూన్16(ఆంధ్రజ్యోతి): గాలవీడు మండలం తూముకుంట దళితులకు ఒక్కో కుటుంబానికి రెండు ఎకరాల సాగు భూమిని ఇవ్వాలని సీపీఐ జిల్లా కమిటీ సభ్యులు రామాంజులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయం ఎదుట తూముకుంట దళితులతో కలిసి ధర్నా నిర్వహించారు. మండలంలో ఇప్పటికి 9 సార్లు అసైన్‌మెంట్ జరిగినా తూముకుంట దళితులుకు భూమి ఇవ్వలేదన్నారు. ఈ దళితవాడలో అంతా నిరుపేదలు ఉన్నారని, దీకితోడు చాలా మంది నిరక్షరాస్యులు ఉన్నారన్నారు.

కార్యదర్శికి సత్కారం

సిద్దవటం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : పెండ్లిమర్రి మండలం మైల కాలువ గ్రామ సచివాలయానికి బదిలీపై వెళుతున్న టక్కోలి గ్రామ పంచాయతీ సెక్రటరీ శివయ్యను సిబ్బంది సోమవారం సత్కరించారు. ఈ కార్యక్రమం సర్పంచ్ లక్ష్మీదేవి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ శివయ్య గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేశారన్నారు. పార్లమెంట్ కార్యదర్శి నాగమునిరెడ్డి, గ్రామ సచివాలయ సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

అపరిశుభ్రతను తొలగించండి


గుండ్లమాలలో తాగునీటి చేతిపంపు వద్ద అపరిశుభ్రత

సిద్దవటం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) :మండలంలోని గుండ్లమాల గ్రామంలో తాగునీరు బోర్లు, పబ్లిక్ కొళాయిల వద్ద అపరిశుభ్రత పేరుకుపోయి దుర్వాసన వెదజల్లుతోంది.దీంతో వ్యాధులు ప్రబలే ప్రమాదం ఉందని, వెంటనే తొలగింపు చర్యలు చేపట్టాలని గ్రామస్థులు విన్నవిస్తున్నారు. కొళాయిల వద్ద పేడ దిబ్బలు తొలగించాలని, అపరిశుభ్రత ఉన్న ప్రాంతాలను గుర్తించి తొలగింపు పనులు చేపట్టాలని కోరుతున్నారు.

ఈ విషయమై గ్రామ పంచాయతీ కార్యదర్శి రిహాన్‌ను వివరణ కోరగా గుండ్లమాడ గ్రా మంలో తాగునీటి బోరు వద్ద ఉన్న అపరిశుభ్రత సర్పంచ్ సహకారంతో తొలగింపు చర్యలు చేపట్టి బ్లీచింగ్ పిచికారీ చేస్తామన్నారు.


పబ్లిక్ కొళాయి వద్ద పేడ దిబ్బ

సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోండి: ఎస్ఐ


పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్న ఎస్ఐ మహమ్మద్ రఫి

సిద్దవటం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని మాధవరం-1 గ్రామ పంచాయతీ పార్వతీపురం గ్రామంలో ఎస్ఐ మహమ్మద్‌రఫి ఆదివారం రాత్రి పల్లెనిద్ర కార్యక్రమం నిర్వహించి గ్రామస్థులకు చోరీల నియంత్రణపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ చోరీల నియంత్రణకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని, ఇంటికి తాళం వేసి దూర ప్రాంతాలకు వెళ్లేటప్పుడు స్థానిక పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేయాలన్నారు. అనుమానిత వ్యక్తులు ఎవరైనా కనిపిస్తే ఫిర్యాదు చేయాలన్నారు.

యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయండి

రైల్వేకోడూరు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని విజయవంతం చేయాలని కలెక్టర్ చామకూరి శ్రీధర్ తెలిపారు. సోమవారం రైల్వేకోడూరు ఎంపీడీవో కార్యాలయంలో జూమ్ మీడింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో నాగార్జునరావు మాట్లాడుతూ సచివాలయ ఉద్యోగులు సమయపాలన పాటించాలని, యోగా దినోత్సవం రోజున ప్రతి ఒక్కరూ పాల్గొనాలని, ప్రజలకు మంచి పనులు చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కలెక్టర్ సూచించినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ, సచివాలయ ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

రైల్వేకోడూరు తహసీల్దార్‌గా అమర్నాథ్



రైల్వేకోడూరు రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): రైల్వేకోడూరు తహసీల్దార్‌గా సోమవారం అమర్నాథ్ బాధ్యతలు స్వీకరించారు. నిమ్మనపల్లి నుంచి ఇక్కడి బదిలీ అయినట్లు ఆయన తెలిపారు. గతంలో రాజంపేట డివిజన్ పరిధిలోని నందలూరులో విధులు నిర్వహించినట్లు తెలిపారు. ఇక్కడ విధులు నిర్వహిస్తున్న తహసీల్దార్ మహబుబ్ చాంద్ సుండుపల్లికి బదిలీ అయ్యారు.

పేదల విద్యాభివృద్ధికి తోడ్పాటు తల్లికి వందనం


చంద్రబాబు, పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

వీరబల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): నిరుపేద విద్యార్థుల విద్యాభివృద్ధికి తల్లికి వందనం ఎంతో ఉపయోగమని టీడీపీ మండల అధ్యక్షుడు భానుగోపాల్‌రాజు పేర్కొన్నారు. సోమవారం మండల కేంద్రంలోని టీడీపీ కార్యాలయంలో సీఎం చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు క్షీరాభిషేకం చేశారు. కూటమి ప్రభుత్వం ఇంట్లో ఎంత మంది విద్యార్థులు ఉంటే వారందరికీ తల్లికి వందనం అందిస్తోందన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, మట్లి సర్పంచ్ నాగార్జున, భాస్కరరాజు, నేతి రమేశ్, రాచరాయుడు, సిద్దిరాజు పాల్గొన్నారు.

బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి

● జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనంద గజపతిరాజు


మాట్లాడుతున్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందగజపతిరాజు

సుండుపల్లి, జూన్ 16(ఆంధ్ర జ్యోతి): బీజేపీతోనే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆనందగజపతిరాజు, రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో వికసిత సంకల్ప యాత్ర సభ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు పూర్తి చేసుకోవడం చారిత్రాత్మకం అన్నారు. దేశంలో పేదరిక నిర్మూలనకు, పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న దేశ ప్రధాని నరేంద్ర మోదీని ప్రపంచ దేశాలు ఆదర్శంగా తీసుకున్నాయన్నారు. దేశ రక్షణ విషయంలో బీజేపీ ప్రభుత్వం అవలంబిస్తున్న విధానాలను చూసి పాకిస్థాన్ తోక ముడిచిందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట అసెంబ్లీ కన్వీనర్ రామా జగదీష్, బీజేపీ మండల అధ్యక్షుడు రమణ గౌడ్, సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

చక్రంపేటలో బడిబాట

పెనగలూరు, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : మండలంలోని చక్రంపేట ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు లేబాకు గోపాలకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం చక్రంపేట పరిసర ప్రాంతాల్లో ఉపాధ్యాయ బృందం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చాలా మంది విద్యార్థుల తల్లిదండ్రులు తమ బిడ్డలను చక్రంపేట ఉన్నత పాఠశాలలో చేర్పించేందుకు సుముఖత వ్యక్తం చేసినట్లు తెలిపారు.

వైసీపీ దిగజారుడు రాజకీయాలు మానుకోవాలి

● తల్లికి వందనం బిడ్డల విద్యకు వరం : చమర్తి జగన్‌మోహన్‌రాజు


మాట్లాడుతున్న పార్లమెంట్ అధ్యక్షుడు జగన్‌మోహన్‌రాజు

రాజంపేట టౌన్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : తల్లికి వందనం ప్రతిబిడ్డా చదువుకు ఒక వరం లాంటిదని టీడీపీ పార్లమెంట్ అధ్యక్షుడు చమర్తి జగన్‌మోహన్‌రాజుతెలిపారు. సోమవారం రాజంపేట టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు ప్రజలకు ఇచ్చిన సూపర్‌సిక్స్ వాగ్దానంలో ఒకటైన తల్లికి వందనం పేరుతో చదువుకుంటున్న ప్రతి బిడ్డకు ఆర్థిక సహాయాన్ని అందజేస్తామన్నారు. ఎన్నికల వాగ్దానంలో చెప్పిన మా టను నిలబెట్టుకున్నారన్నారు. ప్రతి బిడ్డ చదువుకోవాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, గత ప్రభుత్వం మా దిరిగా కుటుంబంలో ఒక్కరే చదువుకునేలా ఆలోచన కూటమి ప్రభుత్వానికి లేదన్నారు. వైసీపీ అసత్య ప్రచారాలు మానుకోవాలని హితవు పలికారు. మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి మాట తప్పను మడమ తిప్పను అని ప్రజలకు ఇచ్చిన ప్రతిఒక్క మాటను తప్పారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అద్దెపల్లె ప్రతాప్‌రాజు, గీతాంజలి విద్యా సంస్థల అధినేత రమణ, టీఎన్ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రేవూరి వేణుగోపాల్, నందలూరు క్లస్టర్ ఇన్‌చార్జి పసుపులేటి ప్రవీణ్‌కుమార్, నాగమునిరెడ్డి, పరశురాంనాయుడు, వాణి, శ్రీహరి, శ్రీను, ఎస్సీ నాయకులు రామ్మోహన్, టీడీపీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఆ నాలుగు సబ్‌స్టేషన్లకూ..

శంకుస్థాపనతోనే సరి!

- ప్రారంభం కాని పనులు
- వెనక్కు మళ్లిన నిధులు
- దిష్టిబొమ్మల్లా శిలాఫలకాలు
- ఆవిరైన రైతుల ఆశలు
- తాజాగా రెండింటికి అనుమతులు



గట్టు పంచాయతీ కొత్తపల్లె వద్ద సబ్‌స్టేషన్ కోసం ఎమ్మెల్యే వేసిన శిలాఫలకం దుస్థితి



పెద్ద తిప్పసముద్రం మండలం బొంతలవారిపల్లె వద్ద దిష్టిబొమ్మలా మారిన శిలాఫలకం

బి.కొత్తకోట, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): అధికారంలో ఉన్నన్నాళ్లు చేయకుండా.. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో నియోజకవర్గానికి ఆరు 11 కేవీ విద్యుత్ సబ్‌స్టేషన్లు మంజూరు చేయించారు. బి.కొత్తకోట మండలంలోని గట్టు పంచాయతీ కొత్తపల్లె, నగరపంచాయతీ పరిధిలోని శెట్టిపల్లి, పీటీఎం మండలంలోని పులికల్లు పంచాయతీ బొంతలవారి పల్లి, టీ.సదుం పంచాయతీ రామాపురం, ములకలచెరువు మండలంలోని మద్దినాయునిపల్లె, పాతకోట గ్రామాల్లో 2024 మార్చి 18న శిలాఫలకాలు వేశారు. ఇకపై తమకు లో ఓల్టేజీ సమస్య ఉండదని మోటార్లు బాగా నడుస్తాయని ఆయా ప్రాంతాల రైతులు భావించారు. అయితే అది కార్య రూపం దాల్చకపోవడంతో, ఆయా ప్రాంతాల్లోని రైతుల ఆశలు అడియాశలయ్యాయి.

నిధులు వాపసు

మూడు మండలాల్లో 6 విద్యుత్ సబ్‌స్టేషన్లకు గాను, ఒక్కో దానికి రూ.1.83 కోట్లు చొప్పున సుమారు రూ.10.80 కోట్లు నిధులు సైతం మంజూరయ్యాయి. నిర్మాణానికి టెండర్ల ప్రక్రియ సైతం పూర్తి అయింది. నిర్మాణ పనులను కేఎస్ఆర్ ఏజెన్సీస్ అనే కంపెనీ దక్కించుకుంది. ఆరు చోట్ల సబ్‌స్టేషన్ల నిర్మాణాలకు రెవెన్యూ అధికారులు స్థలాలను కేటాయించారు. అయినా నిర్మాణాలు ప్రారంభించలేదు. అదిగో.. ఇదిగో అంటుండగానే ఎన్నికల నోటిఫికేషన్ వెలువడింది. వైసీపీ ప్రభుత్వమూ పోయింది. నిధులు పక్కదారి పట్టేశాయి.

ఆ..నాలుగూ లేనట్టేనా?

శంకుస్థాపన చేసిన ఆరింటిలో నాలుగు సబ్‌స్టేషన్ల ఏర్పాటు లేనట్టేనని తెలుస్తోంది. మంజూరైన నిధులు వెనక్కి వెళ్లగా , కూటమి ప్రభుత్వంలో తాజాగా పంపిన ప్రతిపాదనల మేరకు ములకలచెరువు మండలంలోని సోం పల్లి, పీటీఎం మండలంలోని రామాపురం గ్రామాలకు మాత్రమే 33 కేవీ సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయి. త్వరలో నిర్మాణం ప్రారంభం కానుంది. బి.కొత్తకోట మండల పరిధిలోని కొత్తపల్లి, శెట్టిపల్లి, పీటీఎం మండలంలోని బొంతలవారిపల్లి, ములకలచెరువు మండలంలోని మద్దినాయునిపల్లెలకు రిక్తహస్తమేనని అధికారులు చెబుతున్నారు. వైసీపీ హయాంలో నాయకులు ఐదేళ్లు పట్టించుకోకుండా తీరా చివరి నిమిషంలో హడావుడి చేసి, నిర్మాణాలపై శ్రద్ధ చూపకపోవడంతో ఈ పరిస్థితి దాపురించిందని రైతులు వాపోతున్నారు. నిర్మాణాలు పూర్తయి ఉంటే ఆరు సబ్‌స్టేషన్‌ల పరిధిలో సుమారు 40 గ్రామాల రైతులకు లాభం చేకూరేది. దీంతో ఆయా ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన శిలాఫలకాలు దిష్టిబొమ్మల్లా దర్శనమిస్తున్నాయి.

> లో ఓల్టేజీ సమస్య పరిష్కారం కోసం 33 కేవీ సబ్‌స్టేషన్ల ఏర్పాటుకు కోట్లాది రూపాయలు మంజూరు చేయించామని, టెండర్లు కూడా పూర్తి అయ్యాయని, రెండునెలల్లో నిర్మాణం పూర్తి చేసి రైతులకు అందుబాటులోకి తెస్తామంటూ అధికారాంతంలో వైసీపీ ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి ప్రకటించారు. ట్రాన్స్‌కో సిబ్బంది, అధికారులు, ప్రజాప్రతినిధులు సమక్షంలో అట్టహాసంగా శంకుస్థాపన కూడా చేశారు. అయితే, సబ్‌స్టేషన్‌ల ప్రారంభోత్సవం సంగతి అటుంచి నిర్మాణానికి ఇటుక కూడా పడలేదు. ఆ నిధులూ వెనక్కు మళ్లాయి.

రెండు మాత్రమే మంజూరు

ఎన్నికలకు ముందు అనుకున్న 6 సబ్‌స్టేషన్ల కథ ముగిసింది. ఆ నిధులు కూడా అప్పుడే వెనక్కు వెళ్లాయి. ఇప్పుడు మళ్లీ ప్రతిపాదనలు పంపగా సోంపల్లి, రామాపురం లకు నూతన సబ్‌స్టేషన్లు మంజూరయ్యాయి. త్వరలో పనులు ప్రారంభం అవుతాయి.

-గంగాధర్, డీఈ, ట్రాన్స్‌కో

ప్రతి ఉద్యోగీ సోలార్ రూఫ్ టాప్ ఏర్పాటు చేసుకోవాలి



సమావేశంలో మాట్లాడుతున్న సీజీఎం జానకీరామ్

పీలేరు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): విద్యుత్ ఉద్యోగులు తమ ఇళ్లపై సోలార్ రూఫ్ టాప్ ప్యానెళ్లు ఏర్పాటు చేసుకుని ఇతరులకు ఆదర్శంగా నిలవాలని ఎస్‌పీడీసీఎల్ చీఫ్ జనరల్ మేనేజర్(సీజీఎం) జానకీరామ్ పిలుపునిచ్చారు. ఏపీ ట్రాన్స్‌కో పీలేరు డివిజన్ పరిధిలోని అన్ని విభాగాల సిబ్బందికి సోలార్ రూఫ్ టాప్ ప్లాంట్ల ఏర్పాటుపై సోమవారం పీలేరులో ఆయన అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గృహ వినియోగదారులకు ఒక కిలో వాట్‌కు రూ.30 వేలు, రెండు కిలోవాట్‌లకు రూ.60 వేలు, మూడు కిలోవాట్‌లకు రూ.78 వేల రాయితీని కేంద్ర ప్రభుత్వం కల్పిస్తోందన్నారు. వినియోగదారులు తమ వంతు వాటాగా 15 శాతం భరిస్తే మిగిలిన మొత్తం బ్యాంకు రుణంగా పొందవచ్చునన్నారు. ఈ రాయితీలను సద్వినియోగం చేసుకుని ట్రాన్స్‌కో ఉద్యోగులు తమ ఇళ్లపై రూఫ్ టాప్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు. సోలార్ విద్యుత్ వినియోగం వల్ల విద్యుత్ బిల్లులు దాదాపు 70 శాతం తగ్గుతాయన్న సత్యాన్ని ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఈఈ చంద్రశేఖర రెడ్డి, జిల్లా టెక్నికల్ డీఈ ఈశ్వర రెడ్డి, పీలేరు ఏడీఈలు అమీర్, శివయ్య, ఏఈలు ఇలాహి, రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

బీసీ ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయాలి

పీలేరు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఈ నెల 22న తిరుపతిలో జరగనున్న బీసీ ఆత్మగౌరవ భరోసా సభను విజయవంతం చేయాలని బీసీ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. ఆత్మగౌరవ భరోసా సభ సన్నాహకాల్లో భాగంగా వారు సోమవారం పీలేరులోని పలువురు బీసీ నేతలు, బీసీ సంఘాలను కలిసి ప్రచార వాల్‌పోస్టర్లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పరసారత్నం మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తున్నామని, 56 కార్పొరేషన్ పదవులు ఇచ్చామని గొప్పలు చెప్పుకున్న గత ప్రభుత్వంలో బీసీలకు ప్రయోజనం శూన్యమన్నారు. కేవలం పేపర్ మీద కార్పొరేషన్లు సృష్టించి నిధులు, విధులు ఇవ్వకపోవడంతో అవి అలంకార ప్రాయంగా మారాయన్నారు. బీసీలను పట్టించుకోని పాపానికి వైసీపీ తగిన మూల్యం చెల్లించిందన్నారు. కూటమి ప్రభుత్వంలో బీసీలకు తగిన ప్రాధాన్యం లభిస్తున్నా సమస్యలు పరిష్కారం కావడం లేదన్నారు. బీసీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తేవడంతోపాటు వాటి పరిష్కారానికి అహర్నిశలు కృషి చేస్తున్న నాయకులను సత్కరించుకోవడం కోసం ఆత్మగౌరవ భరోసా సభ ఏర్పాటు చేశామన్నారు.ఆంధ్రప్రదేశ్ బీసీ సంక్షేమ సంఘం, అంబేడ్కర్-పూలే ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో తిరుపతిలోని ఇందిరా మైదానంలో 22వ తేదీ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు జరిగే సభలో అన్నమయ్య జిల్లాలోని బీసీలు అధిక సంఖ్యలో పాల్గొనాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ జాతీయ నాయకుడు ఆల్‌మెన్ రాజు, పాల ఏకిరి కార్పొరేషన్ మాజీ చైర్మన్ మురళీ, జిల్లా బీసీ అధ్యక్షుడు నాగరాజు, జానపద కళాకారుల సంఘం అధ్యక్షుడు యాదగిరి, పీలేరు నియోజకవర్గ బీసీ సంఘ అధ్యక్షుడు రామస్వామి, వడ్డెర రమణ తదితరులు పాల్గొన్నారు.

యువకుడి ఆత్మహత్య



వంశీకృష్ణ

బి.కొత్తకోట, జూన్ 16 (ఆంధ్ర జ్యోతి): క్షణికావేశంలో ఆ యువకుడు తీసుకున్న నిర్ణయం తల్లిదండ్రులకు జీవితకాల శోకాన్ని మిగిల్చింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... బడికాయల పల్లెకు చెందిన కాలన్నగారి మల్లికార్జున కుమారుడు వంశీకృష్ణ (18) తిరుపతిలోని ఓ ప్రైవేటు కాలేజీలో ఇంటర్ పూర్తి చేశాడు. చెన్నైలోని ఓ ఇంజనీరింగ్ కళాశాలలో అడ్మిషన్ తీసు కున్నాడు. ప్రస్తుతం బి.కొత్తకోటలో కంప్యూటర్ శిక్షణకు వెళు తున్నాడు. వ్యవసాయ పనులలో తండ్రికి చేదోడుగా ఉండే వాడు. సోమవారం కుటుంబ సభ్యులతో టమోటా కోతకు వెళ్లి మధ్యాహ్నం దాకా బాక్సులను మోశాడు. అనంతరం కంప్యూ టర్ క్లాస్‌కు వెళ్లాలంటూ ఇంటికి వ చ్చాడు. తలుపునకు గడి యపెట్టుకొని ఫ్యానుకు చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్య చేసు కున్నాడు. ఇంటికి వచ్చిన తండ్రి లోపలినుంచి గడియ పెట్టి ఉండటంతో ఇతరుల సాయంతో తలుపు బద్దలు కొట్టి చూడగా కొడుకు ఫ్యాన్‌కు వేలాడుతూ కనిపించాడు. తన బిడ్డను ఆ స్థితిలో చూసిన కుటుంబీకులు విలపించారు. సమా చారంతో మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం మదనపల్లెకు తరలించా రు. తండ్రి ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసి దర్యా ప్తు చేస్తున్నారు. వంశీ మృతికి కారణాలు తెలియాల్సి ఉంది.

ఎర్రచందనం దుంగలు స్వాధీనం

- ఇద్దరు పరార్, ఒకరికి రిమాండ్



ఎర్రచందనం దుంగలు, పట్టుబడిన వ్యక్తితో అటవీ అధికారులు

ఓబులవారిపల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఓబులవారి పల్లె మండల పరిధిలోని కేవీ బావి పరిధిలో 8 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నట్లు ఫారెస్ట్ రేంజర్ శ్యామ్‌సుందర్ తెలిపారు. జూలై 14, 15 తేదీల్లో కేవీ బావి నార్త్ బీట్ పరిధిలో చైలిమిగుట్టల్లో కూంబింగ్ నిర్వహించగా, వృక్షాలు నరుకుతున్న ముగ్గురిని గుర్తించామని, వారిలో ఇద్దరు పరార్ కాగా ఒకరు పట్టుబడ్డారన్నారు. వారి నుంచి 8 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నామని, వీటి బరువు 231 కేజీలు ఉండగా విలువ సుమారు రూ.1.13 లక్షలు ఉంటుందన్నారు. పట్టుబడిన వైకోట గ్రామానికి చెందిన కంభం వేములయ్యను కోర్టుకు హాజరుపరచగా రిమాండ్‌కు పంపించారన్నారు. పరారీలో ఉన్న వై.కోట గ్రామానికి చెందిన చావకుల సుబ్రమణ్యం, కొండేటి సుబ్రమణ్యం కోసం గాలిస్తున్నట్లు తెలిపారు. ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్ మహేశ్‌కుమార్, ఫారెస్ట్ బీట్ ఆఫీసర్‌లు జనార్దన్, నాగేశ్వర్‌నాయక్, ప్రొటెక్షన్ వాచర్లు పాల్గొన్నారు.

చికిత్స పొందుతూ వృద్ధురాలి మృతి

కలకడ, జూన్ 16(ఆంధ్రజ్యోతి):పురుగులమందు తాగి ఆత్మహత్యకు ప్రయత్నించిన వృద్ధురాలు చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు హెచ్‌సీ ముజీబ్ తెలిపారు. ఆయన తెలిపిన వివరాల మేరకు మండలంలోని బాలయ్యగారిపల్లె పంచాయతీ తూర్పువడ్డిపల్లెకు చెందిన వెంకటరమణ గొర్రెలు మేపుకొంటుండగా, అతని భార్య చిన్నమ్మి(62) కూలి పనులు చేసేది. ప్రతి రోజు ఉదయాన్నే పనులకు వెళ్లాల్సి వస్తుండడంతో వంట చేయడం లేదని భర్త మందలించాడు. దీంతో మనస్తాపం చెందిన చిన్నమ్మి ఈ నెల 13 న పురుగుమందు తాగింది. కుటుంబ సభ్యులు ఆమెను తిరుపతిలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్పించగా, చికిత్సపొందుతూ మృతి చెందింది. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తునట్లు హెచ్‌సీ తెలిపారు.

కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తి అరెస్టు

మదనపల్లె టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కర్ణాటక మద్యం విక్రయిస్తున్న వ్యక్తిని ఎక్సైజ్, బీఎంపీపీ పోలీసులు అరెస్టు చేశారు. సోమవారం బీఎంపీపీ సీఐ సత్యనారాయణ ఆధ్వర్యంలో రామ సముద్రం మండలం ఏటవాకిలి రోడ్డులో తనిఖీలు చేస్తుండగా కర్ణాటక మద్యం విక్రయిస్తున్న బి.మునస్వామి గౌడ(64) పట్టుబడ్డాడు. నిందితుడి నుంచి 42 టెట్రాప్యాకెట్ల కర్ణాటక మద్యంను స్వాధీనం చేసుకుని, స్థానిక ఎక్సైజ్ పోలీసు స్టేషన్‌లో అప్పగించారు.

బస్సు ఢీకొని యువకుడికి గాయాలు

ములకలచెరువు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ప్రైవేటు బస్సు ఢీకొని ఓ యువకుడు తీవ్రంగా గాయపడ్డాడు. పోలీసుల కథనం మేరకు...స్థానిక ఉమాశంకర్‌రెడ్డి కాలనీకి చెందిన రాళ్లపల్లి రెడ్డి ముబారక్(24) రోడ్డు దాటుతుండగా ప్రైవేటు బస్సు ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన అతనిని మదనపల్లె జిల్లా ఆస్పత్రికి తరలించారు. పరిస్థితి ఆందోళనకరంగా ఉండడంతో వైద్యుల సూచనల మేరకు తిరుపతి రూయాకు తరలించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

పీజీఆర్ఎస్ ఫిర్యాదులను వెంటనే పరిష్కరించండి

- అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి



సమస్యలు తెలుసుకుంటున్న అదనపు ఎస్పీ వెంకటాద్రి

రాయచోటి టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పీజీఆర్ఎస్) ద్వారా వచ్చే ఫిర్యాదులను వేగంగా పరిష్కరించి బాధితులకు న్యాయం చేయాలని అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి జిల్లాలోని పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయంలో సోమవారం ఆయన ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించి జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదుదారుల నుంచి అర్జీలు స్వీకరించారు. వారి సమస్యలు అడిగి తెలుసుకున్నా రు. ప్రధానంగా కుటుంబ కలహాలు, సైబర్ మోసాలు, తల్లిదండ్రులకు వేధింపులు, అత్తారింటి వేధింపులు, భూవివాదాలు, నకిలీ పత్రాలు, అధిక వడ్డీలు, ప్రేమ పేరుతో మోసం, ఇతర సమస్యలపై ఫిర్యాదుదారులు విన్నవించుకోగా వారి సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులతో స్వయంగా ఫోన్‌లో మాట్లాడి సత్వర న్యాయం అందించేలా కృషి చేయాలని, బాధితులకు చట్టపరిధిలో తక్షణ న్యాయం అందించేలా చర్యలు తీసుకుని, తీసుకున్న చర్యల నివేదికను జిల్లా పోలీసు ప్రధాన కార్యాలయానికి పంపాలని ఆదేశించారు. జిల్లా పోలీసు కార్యాలయానికి రాలేని వారు వారి పరిధిలోని పోలీసు స్టేషన్‌లు, సర్కిల్ కార్యాలయాలు, సబ్-డివిజన్ కార్యాలయాలలో ఫిర్యాదు చేయవచ్చునని ఆయన సూచించారు.

‘జిల్లా అభివృద్ధికి రూ.10 వేల కోట్లు కేటాయించాలి’

- రౌండ్‌టేబుల్ సమావేశంలో నేతల డిమాండ్

రాయచోటి టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): జిల్లాతోపాటు రాయచోటి నియోజకవర్గ సమగ్రాభివృద్ధి కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ.10 వేల కోట్లు కేటాయించాలని పలువురు నేతలు డిమాండ్ చేశారు. రాయచోటిలోని సీపీఐ కార్యాలయంలో సీపీఐ రాయచోటి నియోజకవర్గ కార్యదర్శి సిద్దిగాళ్ల శ్రీనివాసులు అధ్యక్షతన సోమవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వక్తలు మాటాడుతూ అన్నమయ్య జిల్లా ఏర్పడి నాలుగు సంవత్సరాలు అవుతున్నా ఇంత వరకు జిల్లా అభివృద్ధి శూన్యమన్నారు. నాటి పాలకుల్లో చిత్తశుద్ధి లోపించడంతో రాయచోటి నియోజకవర్గం మీదుగా వెళ్లే కడప-బెంగళూరు రైల్వే లైను అలైన్‌మెంట్ మార్చారన్నారు. ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి కల్పించే పరిశ్రమలు ఏమీ సాధించలేకపోయారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం పరిశ్రమలు ఏర్పాటు చేసి నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించాలన్నారు. తద్వారా గల్ఫ్ దేశాలకు వలస వెళుతున్న యువతకు స్థానికంగానే ఉపాధి దొరుకుతుందన్నారు. ఎంఆర్‌పీఎస్ జాతీయ నాయకుడు రామాంజులు మాట్లాడుతూ రాయచోటి ప్రాంతంలోని రైతాంగానికి వెలిగల్లు ప్రాజెక్టు నుంచి నీరు అందించాలన్నారు. సీపీఐ(ఎంఎల్) లిబరేషన్ పార్టీ జిల్లా కార్యదర్శి మావులూరి విశ్వనాథ్ మాట్లాడుతూ జిల్లాలో టమోటా ఆధారిత పరిశ్రమ ఏర్పాటు చేస్తే రైతులను ఆదుకున్నట్లు అవుతుందన్నారు. అంబేడ్కర్ సేన నాయకులు పల్లం తాతయ్య మాట్లాడుతూ హంద్రీ-నీవాకు అంతర్భాగమైన వెలిగల్లు, శ్రీనివాసపురం ప్రాజెక్టులను పూర్తి చేసి రైతాంగానికి నీరు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా కార్యదర్శి వంగిమళ్ల రంగారెడ్డి, ఏపీ మహిళా సమాఖ్య జిల్లా ప్రధాన కార్యదర్శి మర్రి సుమిత్ర, ఎలక్ట్రికల్ అసోసియేషన్ నాయకులు అస్లం, సహారా స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు, సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి జక్కల వెంకటేశ్, రైతు సంఘం నియోజకవర్గ అధ్యక్షులు వడ్లమూడి హరినాథనాయుడు, అహ్మద్ అలీఖాన్, సురేంద్ర, రియాజ్, తదితరులు పాల్గొన్నారు.

బలిజ రిజర్వేషన్ పోరాట యాత్రకు ఘనస్వాగతం



నానా ప్రసాద్‌కు స్వాగతం పలుకుతున్న తోట వెంకట్ తదితరులు

రాజంపేట, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : రాష్ట్రంలో బలిజలకు రిజర్వేషన్ కల్పించాలని కోరుతూ ఒంగోలు కాపు యువనేత నాసా ప్రసాద్ తిరుపతి జిల్లా కాళహస్తికి చెందిన కేబీటీ రాఘవయ్య తదితరులు చిత్తూరు నుంచి సాగిస్తున్న పాదయాత్ర సోమవారం రాజంపేటకు చేరుకుంది. రాజంపేటకు చెందిన బలిజ యువనేత తోట వెంకట్ ఆధ్వర్యంలో ఘనస్వాగతం పలికారు. ఉద్యమ నేతలకు శాలువాలు కప్పి పూలమాలలు వేసి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా నాసా ప్రసాద్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ నేతృత్వంలో ఏర్పడిన కూటమి ప్రభుత్వం బలిజలకు రిజర్వేషన్ సౌకర్యాన్ని పునరుద్ధరించాలన్నారు. చిత్తూరు నుంచి ప్రారంభమైన ఈ పాదయాత్ర నెల్లూరు, వెంకటగిరి, రాపూరు, చిట్వేలి మీదుగా అన్నమయ్య జిల్లా రాజంపేటకు చేరుకుందన్నారు. రాష్ట్రంలో కాపులు, బలిజలు, తెలగలు 50 శాతం ఉన్నారని, గతంలో తమకు కేటాయించిన రిజర్వేషన్లు వెంటనే పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. తమ పాదయాత్ర అమరావతికి చేరుకుని అక్కడ ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి వినతిపత్రాలు ఇస్తామన్నారు. రిజర్వేషన్లు పునరుద్ధరించే వరకు తమ ఉద్యమాన్ని ఆపమని తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ బలిజ సంఘం నేత చిట్వేలికి చెందిన మస్తాన్‌రాయల్, రాజంపేట యువ నేత తోట వెంకట్, ఊటుకూరు యువనేత నామా నరసింహ, జవ్వాజి సాయి, కుసులూరు హరికృష్ణ, ఆనందాల నన్ని, రమేష్ పాల్గొన్నారు.

ధరాపాతం..!

- వేసవిలోనే వర్షాలు.. • ఊజీ ఈగతో నాణ్యత తగ్గిన కాయలు
- నష్టాల్లో మామిడి రైతులు



తోటలోనే వదిలేసిన మామిడి కాయలు

పెద్దమండ్యం, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): వేసవి పూర్తి కాకుండానే వర్షాలు కురవడంతో మామిడి కాయల్లో నాణ్యత లోపించింది. పండుఈగ ఆశించడంతో కాయలు పూర్తిగా దెబ్బ తిన్నాయి. దీనికి తోడు ఎగుమతులు లేకపోవడంతో ధర పడిపోవడం గోరుచుట్టుపై రోకటిపోటులా మారింది.

తంబళ్లపల్లి నియోజకవర్గంలోని పెద్దమండ్యం మండలంలో 600 హెక్టార్లు, బి కొత్తకోట మండలంలో 110, ములకలచెరువు మండలంలో 100, తంబళ్లపల్లి మండలంలో 120, కురబలకోట మండలంలో 112 హెక్టార్లల్లో మామిడి తోటలు ఉన్నాయి. ఈ ఏడాది రైతులు ఆశించిన స్థాయిలోనే దిగుబడులు వచ్చాయి. కానీ, హఠాత్తుగా వర్షాలు కురవడంతో ఊజీ ఈగ సోకి నాణ్యత దెబ్బతినింది. దీంతో ధర 50 నుంచి 60 శాతం పతనమైందని రైతులు వాపోతున్నారు. వర్షం రాక ముందు బేనీషా రకం మామిడి టన్ను రూ. 40 వేలు, ఇమాంపసంద్ రూ.85 వేలు, ఖాదర్ రూ.40 వేలు ఉండగా, ప్రస్తుతం సగానికి సగం పడిపోయినట్లు రైతులు చెబుతున్నారు. జ్యూస్‌కు వాడే మామిడి రకాలు టన్ను రూ. 6 వేలు నుంచి 8 వేల పలుకుతున్నాయి. ఈ రకం కాయల కొనుగోలుకు ప్రభుత్వం అను మతులు ఇచ్చినట్లు అధికారులు చెబుతున్నారు. ప్రస్తుతం ధరలు భారీగా పడిపోవడంతో పలువురు రైతులు మామిడి కాయలు కోయకుండా తోటల్లోనే వదిలేసినట్లు రైతులు చెబుతున్నారు. ప్రభుత్వం ఆదుకోవాలని తమను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.

వర్షంతో నష్టపోయాం

వేసవి పూర్తికాకుండానే వర్షం కురవడంతో ఊజీ ఈగ పడి మామిడి కాయల్లో నాణ్యత లోపించింది. ధర కూడా బాగా తగ్గిపోయింది. ఏప్రిల్ నెలలో పలికిన ధరల్లో సగం కూడా ప్రస్తుతం లేదు. దీంతో తీవ్రంగా నష్టం వచ్చింది.

- సుదర్శన్‌రెడ్డి, రైతు, గురివిరెడ్డిగారిపల్లి

వ్యాపారం బాగా తగ్గింది

మామిడి కాయలు మార్కెట్‌కు రాకపోవడంతో వ్యాపారం బాగా తగ్గింది. నాణ్యత లేకపోవడంతో ఎగుమతులు కూడా లేవు. గత ఏడాదితో పోలిస్తే ఈ ఏడాది 45 శాతం కూడా వ్యాపారం కాలేదు. పల్లెకు వెళ్లినా నాణ్యమైన మామిడి కాయలు దొరకడంలేదు.

- షైనుద్దీన్, వ్యాపారి, మదనపల్లి

డీపీఆర్వో పురుషోత్తం సేవలు మరువలేనివి



డీపీఆర్వో పురుషోత్తంను సత్కరిస్తున్న కలెక్టర్ శ్రీధర్ చామకూరి

రాయచోటి (కలెక్టరేట్) జూన్ 16: డీపీఆర్ఓ పురుషోత్తం నంద్యాల జిల్లాకు బదిలీపై వెళుతుండడంతో సోమవారం సాయంత్రం కలెక్టర్ ఆయనను సత్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ డీపీఆర్వో పురుషోత్తం సేవలు మరువలేనివని అన్నారు. ప్రభుత్వానికి ప్రజలకు మధ్య వారధిలా ఉంటూ ప్రభుత్వం చేసే కార్యక్రమాలను పత్రికల ద్వారా ప్రజలకు అందించే విధానంలో అయన శైలి అద్భుతంగా ఉంటుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమం లో జాయింట్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్, సబ్ కలెక్టర్లు మేఘస్వరూప్, నదియాదేవి, డీఆర్ఓ మధుసూదన్‌రావు, సమాచార శాఖ సిబ్బంది,మీడియా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

పురుగు పట్టిన బియ్యంతో పిల్లలకు భోజనం

కలకడ, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కలకడ ఆదర్శ పాఠశాల్లో పురుగుపట్టిన బియ్యంతో భోజనం వండుతున్నారని ఆ పాఠశాల కమిటీ చైర్మన్ రమేష్‌నాయుడు ఆరోపించారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం మధ్యాహ్న భోజనానికి సన్నబియ్యాన్ని సరఫరా చేస్తుంటే అందుకు భిన్నంగా మూడు నెలల క్రితం సరఫరా చేసిన బియ్యంతో అన్నం చేసి వడ్డిస్తున్నట్లు తెలిపారు. ఈ విషయాన్ని ప్రిన్సిపాల్ మలాం షావలి దృష్టికి తీసుకెళ్లగా ముందు సరఫరా చేసిన బియ్యం అయిపోగానే కొత్త బియాన్ని వాడాలని సూచించినట్లు తెలిపారు. ఇదంతా చూస్తుంటే ప్రభుత్వాన్ని అప్రతిష్టపాలు చేయడానికి కొందరు చూస్తున్నారని తెలిపారు.

‘ఈ తహసీల్దారు మాకొద్దు’

తంబళ్లపల్లె, జూన్ 16(ఆంధ్రజ్యోతి): గత వైసీపీ ప్రభుత్వ హయాంలో స్థానిక పేదలకు చెందాల్సిన భూములను పక్క జిల్లాకు చెందిన అగ్రకుల భూస్వాములకు దోచి పెట్టిన తహసీల్దారు శ్రీనివాసులు తమకొద్దని, వెంటనే బదిలీ చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి అంజినప్ప డిమాండ్ చేశారు. సోమవారం తంబళ్లపల్లె తహసీల్దారుగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించడంతో భారత కమ్యూనిస్టు పార్టీ, సీపీఐ, రైతు సంఘాల నాయకులు ఈ అవినీతి తహసీల్దారు మాకొద్దని నినాదాలు చేస్తూ రెవెన్యూ కార్యాలయం ఎదుట ఆందోళన చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. గత ప్రభుత్వంలో ములకలచెరువు తహసీల్దారుగా శ్రీనివాసులు పనిచేస్తున్నపుడు గూడుపల్లె గ్రామంలోని స్తోత్రియం భూములను పక్క జిల్లాకు చెందిన అగ్రకుల భూ స్వాములకు దోచిపెట్టి పేదలకు అన్యాయం చేశాడన్నారు. గతంలో తహసీల్దారు చేసిన అవినీతి, అక్రమాలపై విచారణ చేయాలని కోరారు. కార్యక్రమంలో సీపీఐ, రైతు సంఘం నాయకులు తంబయ్యశెట్టి, నిజాముద్దీన్, సుబ్బన్న, రమణప్ప, ఉత్తన్న, రెడ్డప్ప, నరసింహులు, అమరావతి, లక్ష్మీదేవి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ ‘తల్లికి వందనం’



వినతులు స్వీకరిస్తున్న టీడీపీ ఇన్‌చార్జి జయచంద్రారెడ్డి

ములకలచెరువు, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): నియోజకవర్గంలోని అర్హులందరికీ తల్లికి వందనం వర్తించేలా చూస్తానని టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి దాసరిపల్లి జయచంద్రారెడ్డి హామీ ఇచ్చారు. స్థానిక పార్టీ కార్యాలయంలో సోమవారం గ్రీవెన్స్ సెల్ నిర్వహించి తల్లికి వందనం కింద నగదు జమకాని అర్హుల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చే నెల 5వ తేదీలోగా నగదు జమ కాని అర్హులు సంబంధిత పత్రాలను సచివాలయాల్లో సమర్పించాలన్నారు. కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు, జిల్లా కార్యదర్శి యర్రగుడి సురేష్, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ కేవీ రమణ, మండల టీడీపీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, మాజీ ఎంపీపీ సిగి నరసింహులు, మాజీ వైస్ఎంపీపీ నరసింహారెడ్డి, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

తల్లికి వందనం అందని వారికోసం దరఖాస్తు ఫారం



కలికిరి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): సాంకేతిక కారణాలతో తల్లికి వందనం నిధులు మంజూరు కాకుండా అనర్హుల జాబితాలో చేరిన వారు సవరణలు చేసుకునేందుకు అవసరమైన దరఖాస్తు ఫారంను ప్రభుత్వం విడుదల చేసింది. దీనిలో అన్ని వివరాలను నమోదు చేసి ఆయా సచివాలయాల్లో సమర్పించాలని అధికారులు సూచించారు. ఈ నెల 20వ తేదీలోగా పూర్తి చేసిన దరఖాస్తులను సచివాలయాల్లో అందజేయాలని కోరారు. పూర్తి స్థాయి పరిశీలన అనంతరం అర్హులుగా తేలిన వారందరికీ జూలై 5 న ప్రభుత్వం నిధులు మంజూరు చేయనుంది. కుటుంబంలో నాలుగు చక్రాల వాహనం ఉన్నవారు, సరైన ఆదాయ ధ్రువీకరణపత్రం లేకపోవడం, 300 యూనిట్లకు మించి విద్యుత్ వినియోగం, కుటుంబంలో రూ.12000లకు మించి జీతం పొందుతున్న వారు, 10 ఎకరాలకన్నా అధికంగా మెట్ట భూమి ఉన్నవారు, కుటుంబంలో ఆదాయ పన్ను చెల్లిస్తున్న సభ్యులుండటం అనర్హతకు కారణాలని చెబుతున్నారు. వీటన్నిటినీ తగిన ఆధారాలతో తిరస్కరిస్తూ తిరిగి దరఖాస్తు చేసుకుంటే పరిశీలించి పథకాన్ని వర్తింపజేస్తారని చెబుతున్నారు.

కౌలు రైతుల కష్టాలు తీరేనా..

- కౌలు కార్డుల జారీలో నిర్లక్ష్యం
- పంట రుణాలు అందక అగచాట్లు
- విత్తన రాయితీలు పొందలేక...
- ప్రభుత్వ స్పందన కోసం ఎదురు చూపులు

కమలాపురం రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి) : కౌలు రైతుల పరిస్థితి అగమ్యగోచరంగా తయారైంది. ఏడాదంతా కష్టపడి వ్యవసాయం చేసినా కౌలు రైతులకు ప్రతి ఫలం దక్కడం లేదు. కౌలు సహా విత్తనాలు, ఎరువులు, పురుగుమందులకు భారీగా ఖర్చు చేయాల్సి వస్తుంది. ఇంత వెచ్చించినా ప్రకృతి విపత్తులతో పంట చేతికి రాని సందర్భాలే ఎక్కువ. దీంతో కౌలు రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. ఈ నేపథ్యంలో కౌలు రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం జారీ చేస్తున్న సీసీఆర్ కార్డులు కార్డులు అందక అవస్థలు పడుతున్నారు.

ఖరీఫ్ సీజను ప్రారంభమైంది. దుక్కులు దున్నడం, పొలాలకు పశువుల ఎరువు తరలించడం, పంట వ్యర్థాలను శుభ్రం చేసుకోవడం తదితర పనుల్లో రైతులు నిమగ్నమయ్యారు. వర్షం వస్తే పంటలు సాగు చేయడానికి సన్నద్ధమవుతున్నారు. ఈ నేపథ్యంలో కౌలు రైతులకు కౌలుకార్డుల ఆధారంగా పచ్చిరొట్ట విత్తనాలు, వరి విత్తనాలను రాయితీపై అందిస్తారు. పంట రుణాలకు కార్డులు తప్పనిసరి. ఇన్ని రకాల ప్రయోజనాలు ఉన్నందున కౌలుకార్డుల కోసం రైతులు ఎదురు చూస్తున్నారు. వారికి ఎల్ఈసీ ఇవ్వాలి. ఇందుకు మే నెలలో ప్రక్రియ ప్రారంభించి జూన్ నెల మొదటి వారానికి కార్డులు అందజేయాల్సి ఉంటుంది.

మొదలు కాని కౌలుకార్డుల జారీ

పెట్టుబడి సాయం, పంట ఉత్పత్తులను అమ్ముకోవడానికి నష్టపరిహారం లేదా ఇన్‌పుట్ సబ్సిడీ, పంటల బీమా, పంట రుణం ఇలా ఏది వర్తించాలన్నా సీసీఆర్ కార్డు ఉండాలి. ఈ కార్డు ఉంటేనే కౌలు రైతులకు అర్హత ఉంటుంది. అయితే కౌలుదారులకు కీలకమైన కౌలుకార్డుల జారీ ప్రక్రియ ఇప్పటికీ కాలేదు. మరోవైపు వ్యవసాయ అధికారులు పంటల విత్తనాల పంపిణీ ప్రారంభించడంతో కౌలుదారులు ఆందోళన చెందుతున్నారు. 50శాతం రాయితీ

కౌలు రైతుల ఎంపిక ప్రారంభించాం

కమలాపురం వ్యవసాయ డివిజను పరిధిలో ఐదు మండలాలు ఉన్నాయి. ఇందులో 1124 మంది కౌలు రైతుల ఎంపిక ప్రారంభించామని వ్యవసాయ, రెవెన్యూ సిబ్బంది సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టాం. కమలాపురం వ్యవసాయ డివిజను పరిధిలో కమలాపురం మండలం 255 మంది, వల్లూరు మండలం 170 మంది, వీఎన్‌పల్లె మండలం 193 మంది, ఎర్రగుంట్ల మండలం 506 మంది కౌలు రైతుల ఎంపిక చేపట్టామన్నారు. వీరికి కౌలు కార్డులు తహసీల్దారు జారీ చేస్తారు.

- నరసింహారెడ్డి, ఏడీఏ, కమలాపురం


అన్నదాత సుఖీభవ కోసం ఈకేవైసీ చేసుకుంటున్న రైతులు

అందిస్తూ పచ్చిరొట్ట విత్తనాలు కార్డులు లేనిదే అందుకోవడానికి సాధ్యంకాదు. సొంత పొలం సాగుచేసుకుంటూ మరికొంత పొలం కౌలుకు తీసుకుని సాగు చేసేవారు నియోజకవర్గంలో ఎక్కువగా ఉన్నారు. మొత్తం పంట రుణాల్లో కౌలు రైతులు పది శాతం ఇవ్వాల్సిందేనని జిల్లా యంత్రాంగం బ్యాంకర్లకు ఆదేశిస్తున్నా ఆచరణలో అమలు కావడంలేదు.కౌలు రైతుల కష్టాలపై కూటమి ప్రభుత్వం అయినా స్పందిస్తుందని ఎదురు చూస్తున్నారు.

ఆలస్యం అయితే రాయితీ రాదు

కార్డుల జారీ ఆలస్యమయితే రాయితీ విత్తనాలుతో పాటు ఇతర పథకాలు రావని కౌలు రైతులు చెబుతున్నారు. అందువల్ల ప్రభుత్వం వెంటనే కౌలుకార్డులు ఇవ్వాలని విజ్ఞప్తి చేస్తున్నారు. జూన్ నెలాఖరులోపు కార్డులు జారీ చేసే సాగు ఉత్పాదకాలు కౌలుదారులకు అందేలా చూస్తామని వ్యవసాయశాఖ, రెవెన్యూశాఖ అధికారులు చెబుతున్నారు.

ఏడుగురు మున్సిపల్ ఇంజనీర్ల విచారణ

- పుంగనూరు, మదనపల్లె మున్సిపాలిటీల్లో నాసిరకం పనులపై ఆరోపణలు
- విచారణాధికారిగా పబ్లిక్ హెల్త్ ఎస్ఈ రామ్మోహన్‌రెడ్డి

పుంగనూరు, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు, మదనపల్లె మున్సిపాలిటీల్లో నాసిరకం పనులు జరగడంపై ఏడుగురు ఇంజనీరింగ్ అధికారులపై ఇటీవల వచ్చిన ఆరోపణలపై ప్రభుత్వం విచారణకు ఆదేశించింది. అనంతపురం పబ్లిక్ హెల్త్ ఎస్ఈ ఆర్.రామ్మోహన్‌రెడ్డిని విచారించి నివేదిక ఇవ్వాలని ప్రభుత్వం కోరింది. సోమవారం ప్రభుత్వ ప్రిన్సిపల్ సెక్రటరీ ఎస్.సురేశ్‌కుమార్ ఈ మేరకు ఉత్తర్వులు జారీ చేసి విచారణ నివేదికను మూడునెలల్లోపు ప్రభుత్వానికి అందజేయాలని ఆదేశించారు. మదనపల్లె మున్సిపల్ మాజీ డీఈఈ పీఎస్.మహేశ్, పుంగనూరు మున్సిపల్ మాజీ డీఈఈ ఎం.నారాయణస్వామి, రిటైర్డ్ డీఈఈ కేపీ.పద్మనాభరావు, మాజీ ఏఈలు ఎం.రవీంద్రరెడ్డి, బి.కృష్ణకుమార్, రిటైర్డ్ ఏఈ పి.సుబ్బరామయ్య, మదనపల్లె ఏఈ కె.గోపీనాథ్‌లపై వచ్చిన అభియోగాలను విచారించి ప్రభుత్వానికి నివేదిక ఇవ్వాలని ఆయన ఆదేశిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.

ఉన్నత విద్యను నిర్లక్ష్యం చేసిన వైసీపీ, కూటమి ప్రభుత్వాలు : తులసిరెడ్డి

వేంపల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఉన్నత విద్యను వైసీపీ, కూటమి ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేస్తున్నాయని కాంగ్రెస్ పార్టీ ముఖ్య అధికార ప్రతినిధి తులసిరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. బడుగు, బలహీన వర్గాల విద్యార్థులకు ఉన్నత ఉన్నత విద్యనందించాలనే ఉద్దేశ్యంతో 2008లో ఉమ్మడి రాష్ట్రంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నత విద్యలో ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ పథకాలను ప్రవేశపెట్టిందన్నారు. ఈ పథకాల ద్వారా కొన్ని లక్షల మంది పేద విద్యార్థులు ఉన్నత చదువులు చదివి ఉన్నత ఉద్యోగంతో ఉన్నత ప్రమాణాలతో జీవిస్తున్నారన్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం వచ్చాక పథకాలకు పేర్లు మార్చి విద్యాదీవెన, వసతి దీవెన అనిపేర్లు పెట్టిందన్నారు. అంతేకాకుండా ప్రైవేట్, ఎయిడెడ్ కళాశాలల్లో చదివే పీజీవిద్యార్థులకు పై రెండు పథకాలు వర్తించవని 2.12.2020న జీఓ 77ను జారీ చేసిందన్నారు. దీని వలన లక్షలాది మంది పేద విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమయ్యారన్నారు. ప్రస్తుత కూటమి ప్రభుత్వం గత జీఓ 77ను రద్దు చేయలేదు, ఇంజనీరింగ్, డిగ్రీ కళాశాలలకు ఫీజురీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ డబ్బులు చెల్లించలేదన్నారు. కోర్సు పూర్తయినప్పటికి విద్యార్థులు సర్టిఫికెట్లు పొందలేని పరిస్థితి ఉందన్నారు. వెంటనే ఫీజురీయింబర్స్‌మెంట్‌కు ఉన్న రూ.4200 కోట్లు, స్కాలర్‌షిప్‌కు ఉన్న రూ.2200 కోట్ల బకాయిలను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. దీంతోపాటు గత ప్రభుత్వ నిర్వాకంతో సర్టిఫికెట్ పొందలేని పరిస్థితిలో ఉన్న వైఎస్సార్ ఆర్కిటెక్చర్ విద్యాలయ విద్యార్థుల సమస్య పరిష్కరించాలని కోరారు. 2020లో గత వైసీపీ ప్రభుత్వం విశ్వవిద్యాలయాన్ని స్థాపించినప్పటికి ఢిల్లీలోని కౌన్సిల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ నుంచి అనుమతి పొందలేదన్నారు. కావున రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ప్రత్యేక దృష్టి సారించాలని విజ్ఞప్తి చేశారు.

ఇత్తడి పరిశ్రమను ఆదుకుంటాం : కలెక్టర్


ఇత్తడితో తయారు చేసిన వస్తువులను పరిశీలిస్తున్న కలెక్టర్ చెరుకూరి శ్రీధర్, ఎమ్మెల్యే పుట్టా సుధాకర్ యాదవ్

మైదుకూరు రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఇత్తడి వస్తువులకు మార్కెట్‌లో మంచి గిరాకీ ఉందని, ఇత్తడి పరిశ్రమకు నిధులు మంజూరు చేసి ఆదుకుంటామని జిల్లా కలెక్టర్ చెరుకూరి శ్రీధర్ అన్నారు. మండలంలోని వనిపెంటలో ఇత్తడి పరిశ్రమను ఆయన ఎమ్మెల్యే పుట్టా సుధాకర్‌యాదవ్‌తో కలసి సోమవారం పరిశీలించారు. ఇత్తడి పరిశ్రమ తయారీ చైర్మన్ ఇస్మాయిల్ కార్మికులు తయారు చేసిన వస్తువులను కలెక్టర్, ఎమ్మెల్యేలకు చూపించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ ఇత్తడి వస్తువులకు మార్కెట్ లో మంచి గిరాకీ ఉందని, కాని ఇత్తడి పరిశ్రమలు మాత్రం అంతంత మాత్రంగానే ఉన్నాయన్నారు. ఇత్తడి పరిశ్రమతో పాటు, తయారీదారులను కూడా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు.

ఏసీఏ అండర్-19 మెన్ వన్డే క్రికెట్ విజేత కడప

కడప స్పోర్ట్స్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కడపలో జరుగుతున్న ఏసీఏ అండర్-19 మెన్ వన్డే అంతర్‌జిల్లాల క్రికెట్ పోటీలలో కడప జట్టు విజేతగా నిలిచింది. పోటీలో కడప జట్టుతో పాటు చిత్తూరు, నెల్లూరు, అనంతపురం, కర్నూలు జిల్లాల జట్లు తలపడ్డాయి. ప్రతి జట్టు నాలుగేసి మ్యాచ్‌లు ఆడగా.. కడప జట్టు ఆడిన నాలుగింటిలో విజయం సాధించి 16 పాయింట్లతో పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిచింది. చిత్తూరు జట్టు మూడు మ్యాచ్‌లలో విజయం సాధించి 12 పాయింట్లతో రెండో స్థానంలో నిలిచింది. నెల్లూరు, అనంతపురం, కర్నూలు జట్లు ఒకే ఒక్క మ్యాచ్‌లో విజయం సాధించి 4 పాయింట్లతో మూడో స్థానాలతో సరిపెట్టుకున్నాయి. చివరిగా సోమవారం ఆడిన మ్యాచ్‌ల వివరాలిలా......

8 వికెట్లతేడాతో చిత్తూరు జట్టు విజయం

కేఎస్ఆర్ఎం మైదానంలో చిత్తూరు-కర్నూలు జట్ల మధ్య జరిగిన మ్యాచ్‌లో టాస్‌నెగ్గిన కర్నూలు జట్టు బ్యాటింగ్‌కు దిగి 21.4 ఓవర్లలో కేవలం 81 పరుగులకే ఆలౌట్ అయింది. బౌలింగ్ విభాగంలో చిత్తూరు జట్టు బౌలర్ ధనుష్‌రెడ్డి 5 వికెట్లు పడగొట్టాడు. అనంతరం బ్యాటింగ్‌కు దిగిన చిత్తూరు జట్టు 15.2 ఓవర్లలో 2 వికెట్లు మాత్రమే కోల్పోయి 84 పరుగులు చేసి విజయం సాధించింది. ఇందులో పి.వరుణ్ 50 పరుగులు చేశారు.

కడప జట్టు ఘన విజయం

ఏసీఏ క్రికెట్ మైదానంలో కడప-అనంతపురం జట్ల మధ్య జరిగింది. టాస్ నెగ్గిన అనంతపురం జట్టు బ్యాటింగ్‌కు దిగి 43.4 ఓవర్లలో 130 పరుగులకు ఆలౌట్ అయింది. అనంతరం కడప జట్టు కేవలం 15.1 ఓవర్లలో 132 పరుగులు చేసింది. ఇందులో రోహిత్ వర్మ 90 పరుగులు చేయడం విశేషం. దీంతో కడప జట్టు ఏకంగా 10 వికెట్ల తేడాతో గెలుపొందింది.

ఎస్టీ వర్గీకరణతోనే యానాదులకు న్యాయం

కడప మారుతీనగర్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): సమాజంలో మిగతా కులాలతో సమానంగా యానాదులు ఎదగాలంటే ఎస్టీ వర్గీకరణతోనే సాధ్యం అవుతుందని యానాది రిజర్వేషన్ పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు కల్లూరి చిన్న పెంచలయ్య అన్నారు. ఇందుకోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు త్వరితగతిన ఎస్టీ వర్గీకరణ అమలయ్యేలా చేయడంతో పాటు యానాదుల అభివృద్ధికి వీలుగా ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటయ్యేలా చూడాలన్నారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ ఎదుట యానాది రిజర్వేషన్ పోరాట సమితి జిల్లా కమిటీ అధ్యక్షుడు నీలం సురేంద్ర ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా సుమారు పది లక్షల మంది యానాదులు ఉన్నారని అన్నారు. గిరిజన తెగలో అత్యధిక జనాభా గల యానాదులు అనాదిగా అన్ని రంగాలలో వెనుకబాటుతనంతోనే మగ్గుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే స్పందించి ఎస్సీ వర్గీకరణ వలే ఎస్టీ వర్గీకరణ చేసి యానాదులకు విద్య, వైద్య, ఉద్యోగ, రాజకీయ రిజర్వేషన్‌లు కల్పించాలని కోరారు. ధర్నా అనంతరం జేకి వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో సమితి నాయకులు బ్రహ్మయ్య, అంకమ్మరావు, ఎం.చెంచయ్య, కె.ఎం.మల్లికార్జునరావు, దుర్గాప్రసాద్, శ్రీనివాసులు, శివశంకర్, సుధాకర్, పాటు పలువురు యానాదులు పాల్గొన్నారు.


కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న యానాదులు

ప్రజా సమస్యలపై నిరంతర పోరాటం


సమావేశంలో మాట్లాడుతున్న ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి

కడప ఎర్రముక్కపల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు చంద్రబాబు ప్రజలకు అమలు కాని హామీలు ఇచ్చి మోసం చేశారని, ప్రతి ఒక్క హామీ అమలు చేసేందుకు నిరంతరం ప్రజలపక్షాన పోరాడుతామని ఎంపీ వైఎస్ అవినాశ్‌రెడ్డి స్పష్టం చేశారు. సోమవారం కడప నగరం మేడా కన్వెన్షన్ హాల్‌లో వైసీపీ జిల్లా విస్తృత స్థాయి సమావేశం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ సమస్యలపై ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెటడమే చంద్రబాబు నాయుడు కూటమి ప్రభుత్వం పనిగా పెట్టుకుందన్నారు. కూటమి పాలనలో అప్పుతప్ప అభివృద్ధి లేదన్నారు.

వైసీపీ జిల్లా అధ్యక్షుడు జి.రవీంద్రనాథ్‌రెడ్డి మాట్లాడుతూ ఏడాది పాలనలో అప్పు తప్ప పాలన, అభివృద్ధి లేదన్నారు. తల్లికి వందనం పథకంలో భారీగా కోతలు విధించారన్నారు. ఏడాది కూటమి పాలన పూర్తిగా విఫలం చెందిందన్నారు. రాష్ట్రంలో సుపరిపాలనకాదు అసలు పాలనే లేదని విమర్శించారు. అనంతరం కూటమి ప్రభుత్వం వైఫల్యాలను ఎత్తి చూపుతూ పుస్తకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ రామచంద్రారెడ్డి, అన్నమయ్య జిల్లా అధ్యక్షుడు, రాజంపేట శాసన సభ్యుడు ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, బద్వేల్ ఎమ్మెల్యే డాక్టర్ సుధ, మాజీ డిప్యూటీ సీఎం అంజాద్‌బాష, మాజీ ఎమ్మెల్యేలు రాచ మల్లు శివప్రసాద్‌రెడ్డి, రఘురామిరెడ్డి, కమలాపురం ఇన్‌చార్జి నరేన్‌రెడ్డి, ఎమ్మెల్సీలు గోవిందరెడ్డి, రామసుబ్బారెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఐసీయల్‌పై ఫిర్యాదు... ఆర్డీవో పరిశీలన


రోడ్డు మ్యాప్‌ను పరిశీలిస్తున్న ఆర్డీవో చిన్నయ్య

ఎర్రగుంట్ల, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): చిలమకూరు ఐసీయల్ కర్మాగారంతో తమకు అనేక సమస్యలున్నాయని చిలమకూరుకు చెందిన ప్రజలు కలెక్టర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కలెక్టర్ విచారణ చేయాలని ఇన్‌చార్జి ఆర్డీవో చిన్నయ్యను ఆదేశించారు. సోమవారం చిలమకూరు ఐసీయల్ వల్ల కలుగుతున్న ఇబ్బందులను పరిశీలించారు. చిలమకూరు ఆర్డీపీపీ రోడ్డులో ఐసీయల్ మైన్స్‌కు భారీ వాహనాలు రాకపోకలు సాగించడంతో రోడ్డు గుంతలమయ మైందని, ఐసీయల్ కర్మాగారం భూమి చుట్టూ కంచె వేయక పోవడంతో అడవి పందులు పంటలను నాశనం చేస్తున్నాయని, ఐసీ యల్ మైన్స్ వల్ల ఇళ్లు భారీగా దెబ్బతింటున్నాయని తదితర సమ స్యలపై కలెక్టర్‌కు ఫిర్యాదులు చేశారు. దీంతో కలెక్టర్ పులివెందుల ఆర్డీవో చిన్నయ్యను పరిశీలించి రిపోర్టు పంపాలని ఆదేశించడంతో సోమవారం తహసీల్దార్ శోభన్‌బాబు తదితరులతో కలిసి పరిశీలించారు. ఇక్కడ సమస్యలపై కలెక్టర్‌కు నివేదిక పంపిస్తామని తెలిపారు.

గండికోటలో యోగా దినోత్సవానికి స్థల పరిశీలన

జమ్మలమడుగు, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): గండికోటలో ఈనెల 18వ తేదీ బుధవారం యోగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు చేస్తున్నారు. సోమవారం సాయంత్రం జమ్మలమడుగు ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి తోపాటు జాయింట్ కలెక్టర్ అదితిసింగ్, ఆర్డీవో సాయిశ్రీ, తహసీల్దారు శ్రీనివాసులరెడ్డి తదితరులు స్థల పరిశీలన చేశారు. యోగా దినోత్సవాన్ని పురష్కరించుకుని 18వ తేదీ ఉదయం ఏడు గంటలకు జమ్మలమడుగు ప్రాంతం నుంచి విద్యార్థులు, ఇతరులు దాదాపు అయిదు వేల మంది యోగాలో పాల్గొనేలా ఏర్పాట్లు చేస్తున్నారు. జాయింట్ కలెక్టర్ అదితిసింగ్ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించారు. అలాగే గండికోటలో అభివృద్ధి పనులు, తదితర వాటికి సంబంధించి ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి అధికారులతో చర్చించారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ యోగాతో సంపూర్ణ ఆరోగ్యం ఉంటుందని. ప్రతి ఒక్కరు యోగా చేయాలని ఆమె తెలిపారు. కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.


గండికోటలో స్థలాన్ని పరిశీలిస్తున్న ఎమ్మెల్యే ఆదినారాయణరెడ్డి, జేసీ అదితిసింగ్

వంతెన పనుల పరిశీలన


వంతెనను పరిశీలిస్తున్న అధికారులు

వీరబల్లె, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మండల పరిధిలోని పుల్లగూర గండి వద్ద, గండికోట కస్బా ప్రాంతంలో మాండవ్యనదిపైన ఏర్పాటు చేసిన వంతెనల పనులను సోమవారం ఆర్అండ్‌బీ చీఫ్ ఇంజనీరు నయీముల్లా పరిశీలించారు. అధికారులను అడిగి పనుల నాణ్యతను తెలుసుకున్నారు. ఈ వంతెనల నిర్మాణంతో వర్షాలు వచ్చినప్పుడు ప్రజలు పడే కష్టాలు తొలగిపోయాయన్నారు. ఈ వంతెనలు లేని సమయంలో మాండవ్యనది ప్రవహిస్తే అటు వైపు ఉన్న ప్రజల రాకపోకలు జరిగేవి కాదన్నారు. ఈ వంతెనల నిర్మాణంతో ప్రస్తుతం అక్కడి ప్రజలకు కష్టాలు తీరి రవాణా సౌకర్యం సులభంగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో కడప ఎస్ఈ చంద్రశేఖర్, డీఆర్ఈవో సహదేవరెడ్డి, ఏఈలు బ్రహ్మారెడ్డి, కుమార్‌బాబు, కాంట్రాక్టర్లు నాగూర్‌రెడ్డి, హరినాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

అప్పుల బాధతో యువకుడి ఆత్మహత్య

కడప క్రైమ్ జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కడప నగరం సాయిపేటకు చెందిన యువకుడు అప్పుల బాధ భరించలేక ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసుల వివరాల మేరకు షేక్ షబ్బీర్ (33) చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. మద్యానికి అలవాటు పడి అప్పులు చేశాడు. అయితే అప్పుల బాధ భరించలేక మనస్థాపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఫ్యాన్‌కు ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. మృతుడి అన్న షేక్ అన్సర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు టూ టౌన్ పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహాన్ని మార్చురీకి తరలించినట్లు తెలిపారు.


షేక్ షబ్బీర్ (ఫైల్)

టిప్పర్ దొంగల అరెస్టు


టిప్పర్ దొంగలతో డీఎస్పీ రాజేంద్రప్రసాద్, సీఐ రమణారెడ్డి

మైదుకూరు రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): మైదుకూరు పట్టణంలోని కూడలిలో సోమవారం టిప్పర్ దొంగతనం చేసిన దొంగలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక పోలీస్ స్టేషన్‌లో డీఎస్పీ రాజేంద్రప్రసాద్ వివరాలు తెలిపారు. టిప్పర్ యజమాని సాంబశివారెడ్డి వద్ద దేసిరెడ్డి ఈశ్వర్‌రెడ్డి డ్రైవర్‌గా పనిచేసేవాడు. సాంబశివారెడ్డి డ్రైవర్‌కు రూ.29వేలు కూలీ డబ్బులు ఇవ్వలేదనే నెపంతో ఈశ్వర్‌రెడ్డి తన స్నేహితులైన వేమిరెడ్డి ఓబుల్‌రెడ్డి, పొరెడ్డి రామసుబ్బారెడ్డిలతో కలిసి టిప్పర్‌ను దొంగతనం చేశారు. గుంటూరుకు తీసుకెళ్లి విడిభాగాలు చేసి అమ్మి సమానంగా డబ్బులు పంచుకోవాలని వెళుతున్నారు. ఈ సమాచారం తెలియడంతో మైదుకూరు కూడలి వద్ద పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు డీఎస్పీ తెలిపారు. పట్టుబడిన ముగ్గురిపై కేసు నమోదు చేశామని ఆయన తెలిపారు. నిందితులను సీఐ రమణారెడ్డి సిబ్బంది ఎంతో చాకచక్యంగా పట్టుకున్నారని డీఎస్పీ అభినందించారు. కానిస్టేబుల్స్ శివగణేష్, తిరుమలయ్యలకు డీఎస్పీ రాజేంద్రప్రసాద్ క్యాష్ రివార్డును అందచేశారు.



గోటూరులో అరుదైన పుట్టగొడుగు లభ్యం

పులివెందుల, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): తొండూరు మండలంలోని గోటూరు గ్రామంలో 1.3 కేజీల బరువు ఉన్న అరుదైన పుట్టగొడుగు లభ్యమైంది. సోమవారం గోటూరు గ్రామానికి చెందిన గంగాధర్ అనే రైతు పొలంలో ఈ పుట్టగొడుగు కనిపించింది. దీన్ని గ్రామంలో చూపించగా.. అల్లం పుట్టగొడుగుగా పిలుస్తారని కొందరు చెప్పినట్లు ఆ రైతు వివరించారు. ఈ పుట్టగొడుగు పూర్తిగా ప్రకృతి సిద్ధంగానే తన పొలంలో మొలిచిందని రైతు అంటున్నారు. కాగా, ఈ పుట్టగొడును తొండూరు తహసీల్దార్ కార్యాలయానికి తీసుకెళ్లగా.. తహసీల్దార్ రామచంద్రుడుతో పాటు మిగిలిన అధికారులు ఆశ్చర్యంగా తిలకించారు.

పెద్దమండ్యం తహసీల్దార్‌గా తేజశ్వి

పెద్దమండ్యం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): పెద్దమండ్యం తహసీల్దార్‌గా బి.తేజశ్వి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ విధులు నిర్వర్తిస్తున్న ఇన్‌చార్జ్ తహసీల్దార్ సయ్యద్ అహ్మద్ కలికిరి మండలానికి బదిలీ అయ్యారు. తహసీల్దార్ తేజశ్వి ముద్దనూరు నుండి బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని, రెవెన్యూ సిబ్బంది బాధ్యతగా పని చేయాలని సూచించారు. డీటీ రాజేష్, సర్వేయర్ హసీన్‌తాజ్, వీఆర్వోలు పాల్గొన్నారు.

రామసముద్రం తహసీల్దార్‌గా మహ్మద్ అజారుద్దీన్

రామసముద్రం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రామసముద్రం తహసీల్దార్‌గా మహ్మద్ అజారుద్దీన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ తహసీల్దార్‌గా పనిచేస్తున్న నిర్మలాదేవి బదిలీపై మదనపల్లె సబ్‌కలెక్టర్ కార్యాలయానికి వెళ్లగా బి.కొత్తకోటలో తహసీల్దార్‌గా ఉన్న మొహ్మద్ అజారుద్దీన్ రామసముద్రం వచ్చారు. ఈ సందర్భంగా రెవెన్యూ సిబ్బంది తహసీల్దార్‌కు శాలువ కప్పి, పుష్పగుచ్ఛంతో స్వాగతించారు. కార్యక్రమంలో ఆర్ఐ వసీం, సర్వేయర్ నరేంద్ర, సీనియర్ అసిస్టెంట్ రెడ్డెప్ప, వీఆర్‌వోలు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

వాల్మీకిపురం ఏవోగా మురళీమోహన్

వాల్మీకిపురం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): వాల్మీకిపురం మండల వ్యవసాయ శాఖ అధికారిగా యు.మురళీమోహన్ సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేస్తున్న ఏవో హేమలత కలికిరికి బదిలీ కాగా ఆమె స్థానంలో కొత్తకోటలో విధులు నిర్వహిస్తున్న మురళీమోహన్ ఇక్కడకు వచ్చారు. ఈసందర్భంగా ఏవో మాట్లాడుతూ మండలంలోని రైతులందరికీ ప్రభుత్వ పథకాలన్ని సకాలంలో అందించేలా, రైతుల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు.

నిమ్మనపల్లి ఏవోగా మంజుల

నిమ్మనపల్లి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): నిమ్మనపల్లి మండల వ్యవసాయ అధికారిగా సోమవారం ఎస్.మంజుల బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ ఏవో పని చేసిన మురళీ మెహన్ వాల్మీకిపురం బదిలీ కాగా ఆయన స్థానంలో కడప జిల్లా పోరుమామిళ్ల మండలంలో పని చేస్తున్న మంజుల బదిలీపై నిమ్మనపల్లికి వచ్చారు.

కలికిరి ఏవోగా హేమలత

కలికిరి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కలికిరి మండల వ్యవసాయాధికారిగా ఎం.హేమలత సోమవారం బాధ్యతలు స్వీకరించారు. వాల్మీకిపురం ఏవోగా పనిచేస్తున్న హేమలతను కలికిరికి బదిలీ చేశారు. ఇక్కడున్న మమత శ్రీకాళహస్తికి బదిలీపై వెళ్లారు. రైతులందరూ ఈకేవైసీ పూర్తి చేసుకుని సహకరిస్తే మండలంలో వందశాతం మందికి అన్నదాత సుఖీభవ నిధులు మంజూరుకు కృషి చేస్తానని తెలిపారు.

కలకడ ఏవోగా శ్రీనివాస్

కలకడ, జూన్ 16(ఆంధ్రజ్యోతి): మండల వ్యవసాయశాఖ అధికారిగా ఎంఆర్ శ్రీనివాస్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. ఈయన అనంతపురం జిల్లా వజ్రకరూర్ మండలంలో పని చేస్తూ బదిలీపై ఇక్కడకు వచ్చారు.

డీటీకి ఘన వీడ్కోలు

బి.కొత్తకోట, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కలెక్టరేట్‌కు బదిలీ అయిన డిప్యూటీ తహసీల్దార్ మహమ్మద్‌అన్సారీకి తహసీల్దార్ బావాజాన్, రెవెన్యూ సిబ్బంది సోమవారం ఘన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా డీటీని సత్కరించారు. అన్సారీ వ్యక్తిత్వాన్ని, విధి నిర్వహణలో ఆయన అంకితభావాన్ని కొనియాడారు. కార్యక్రమంలో ఆర్ఐ వీరాంజనేయులు, సర్వేయర్ ముబారక్, వీఆర్వోలు, వీఆర్ఏలు పాల్గొన్నారు.

జమ్మలమడుగు ఎన్నికల పరిశీలకుడిగా హరిప్రసాద్ నాయుడు

గుర్రంకొండ, జూన్ 16(ఆంధ్రజ్యోతి): తెలుగుదేశం పార్టీ జమ్మలమడుగు సంస్థాగత ఎన్నికల పరిశీలకుడిగా దద్దాల హరిప్రసాద్ నాయుడు నియమితులయ్యారు. చెర్లోపల్లెకు చెందిన హరిప్రసాద్ నాయుడు ప్రస్తుతం రాజంపేట పార్లమెంటరీ టీడీపీ ఉపాధ్యక్షుడిగా పని చేస్తున్నారు. ఈ మేరకు టీడీపీ అధిష్ఠానం నుంచి ఉత్తర్వులు వచ్చినట్లు సోమవారం ఆయన విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పార్టీని గ్రామస్థాయి నుంచి బలోపేతం చేయడానికి కృషి చేస్తానన్నారు. సీఎం చంద్రబాబునాయుడు, మంత్రులు లోకేష్, రాంప్రసాదరెడ్డి, ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

పులివెందుల పరిశీలకుడిగా దొరస్వామి నాయుడు

మదనపల్లె టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): మాజీ సీఎం జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న పులివెందుల నియోజకవర్గానికి టీడీపీ పరిశీలకుడుగా వై.దొరస్వామినాయుడును నియమిస్తూ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పి.శ్రీనివాసులు ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన ప్రస్తుతం రాజంపేట పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శిగా పనిచేస్తున్నారు. పులివెందుల టీడీపీ ఇన్‌చార్జి బీటెక్ రవితో కలసి పార్టీ బలోపేతానికి తనవంతు కృషి చేస్తానన్నారు.

విద్యుత్ సమస్యలపై ఫిర్యాదులు


ప్రజల నుంచి అర్జీలు స్వీకరిస్తున్న సబ్‌కలెక్టర్ మేఘస్వరూప్

మదనపల్లె టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): మదనపల్లె సబ్‌కలెక్టర్ ఆధ్వర్యంలో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో విద్యుత్ సమస్యలపై రైతులు అధికంగా ఫిర్యాదులు చేశారు. సోమవారం సబ్‌కలెక్టరేట్‌లో నిర్వహించిన పీజీఆర్ఎస్ కార్యక్రమంలో మొత్తం 98 మంది వివిధ సమస్యలపై అర్జీలు అందజేశారు. ఎస్టీ కార్పొరేషన్ ద్వారా తాను పొందిన వ్యవసాయ విద్యుత్ కనెక్షన్ నుంచి ఇతరులకు విద్యుత్ కనెక్షన్‌లు ఇచ్చారని, దీనివల్ల తన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ అధిక లోడుతో కాలిపోతోందని మాలేపాడుకు చెందిన రైతు డి.సిద్దప్ప ఫిర్యాదు చేశాడు. అలాగే తనకు కేటాయించిన ట్రాన్స్‌ఫార్మర్‌ను ముగ్గురు రైతులు తీసుకెళ్లి వారి వ్యవసాయ బోర్లకు బిగించుకున్నారని పీటీఎం మండలానికి చెందిన రైతు ఎం.గంగిరెడ్డి, తనకు కేటాయించిన 3కిలో వాట్ల మీటర్‌ను 5కిలో వాట్లకు పెంచాలని ఎస్పీడీసీఎల్ అధికారులకు దరఖాస్తు చేసుకున్నా ఇంత వరకు సమస్య పరిష్కరించలేదని కురబలకోట మండలానికి చెందిన మొఘల్ ఖాదర్‌బాషా ఫిర్యాదు చేశారు. జాతీయ రహదారి నిర్మాణంలో తాము ఇంటి స్థలం కోల్పోయామని, నష్టపరిహారం కూడా తక్కువగా ఇచ్చారని, ఇప్పుడు మిగిలిన స్థలంలో ఇంటి నిర్మాణం చేద్దామనుకుంటే 11కేవీ విద్యుత్‌లైన్లు అడ్డుగా వున్నాయని, వాటిని పక్కకు మార్చేందుకు విద్యుత్ అధికారులు షిఫ్టింగ్‌చార్జీలు కట్టాలంటున్నారని ములకలచెరువు మండలానికి చెందిన సి.వెంకటనర్సు అర్జీ అందజేశాడు. వీటితో పాటు భూ సర్వే, మ్యుటేషన్లు, 22ఏ కింద నిషేదిత భూములను క్రమబద్ధీకరించాలని సబ్‌కలెక్టర్‌కు అర్జీలు అందజేశారు.

దేవదాయ శాఖ భూములను ఆన్‌లైన్ చేయండి

మదనపల్లె మండలం సీటీఎం గ్రామ పంచాయతీలోని పలు ఆలయాలకు చెందిన మాన్యం భూములను ఆన్‌లైన్‌లో ఎక్కించి 1బీ మంజూరు చేయాలని దేవదాయ శాఖ జూనియర్ అసిస్టెంట్ బాల అంకన్న తహసీల్దార్ కిశోర్‌కుమార్‌రెడ్డికి విన్నవించారు. సుమారు 45ఎకరాల మాన్యం భూములు దేవదాయశాఖకు చెందినవిగా మాన్యువల్ రికార్డులు వున్నాయని, వాటిని ఆన్‌లైన్‌లో ఎక్కించాలని వినతిపత్రం అందజేశారు. స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నిర్వహించిన పీజీఆర్ఎస్‌లో పలువురు అర్జీలు సమర్పించారు.

మంద కృష్ణ సన్మాన సభను విజయవంతం చేయాలి


మాట్లాడుతున్న ఎంఆర్‌పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు

పీలేరు, జూన్ 16(ఆంధ్రజ్యోతి): హైదరాబాదులో ఈనెల 19వ తేదీన జరగనున్న పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ సన్మాన సభను విజయవంతం చేయాలని ఎంఆర్‌పీఎస్, వీహెచ్‌పీఎస్ నాయకులు ప్రజలకు విజ్ఞప్తి చేశారు. పీలేరులో సోమవారం జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ ఎంఆర్‌పీఎస్ ఉద్యమంతో పాటు వికలాంగుల హక్కులు, గుండె జబ్బుల పిల్లల కోసం అనేక ఉద్యమాలు చేసిన ఘనత మందకృష్ణ మాదిగదేనన్నారు. ఆయనకు పద్మశ్రీ వచ్చిన సందర్భంగా ఈనెల 19వ తేదీన హైదరాబాదు నాగోల్‌లో జరుగుతున్న సన్మానసభకు జిల్లాలోని వీహెచ్‌పీఎస్, ఎంఆర్‌పీఎస్ నాయకులు అధిక సంఖ్యలో హాజరు కావాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో ఎంఆర్‌పీఎస్ నాయ కులు గండికోట వెంకటేశ్, అమరాల వెంకట రమణ, నరసింహ, రాము, మాధవ, వీహెచ్‌పీఎస్ నాయకులు రామ్మోహన్‌రెడ్డి, అమరనాథరెడ్డి, సుబహాన్, వెంకటేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఐటీఐ కోర్సులతో సత్వర ఉపాధి

- జాబ్‌మేళాలో 65 మంది ఎంపిక


ఎంపికైనవారితో ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి

తంబళ్లపల్లె, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఐటీఐ కోర్సులతో తక్కువ సమయంలోనే మంచి ఉద్యోగాలు సాధించవచ్చని తంబళ్లపల్లె ప్రభుత్వ ఐటీఐ ప్రిన్సిపాల్ శ్రీనివాసులరెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ప్రభుత్వ ఐటీఐలో జాబ్‌మేళా నిర్వహించారు. ఈ మేళాకు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి ఐటీఐ పూర్తి చేసిన సుమారు 70 మంది నిరుద్యోగ యువకులు పాల్గొన్నారు. ఈ మేళాలో అమర్‌రాజా గ్రోత్ కారిడార్, ముషాషి ఆటో పార్ట్స్ ప్రవేట్ లిమిటెడ్, మల్టీటెక్ ఇంజనీరింగ్ సొల్యూషన్స్, యాజాకి ఇండియా ప్రవేట్ లిమిటెడ్, శ్రీజ డెయిరీ కంపెనీల ప్రతినిధులు ఇంటర్వ్యూలు నిర్వహించి ప్రతిభ చూపిన 65 మందిని ఎంపిక చేసుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ తంబళ్లపల్లె ప్రభుత్వ ఐటీఐలో ప్రతి నెల జాబ్ మేళా ఉంటుందని, నిరుద్యోగ యువత సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో టీవో నాగరాజు, ఇన్‌స్ట్రక్టర్లు వెంకట్రమణ, సురేంద్ర, అశోక్, సురేంద్రరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం పంపిణీ


టీబీ వ్యాధిగ్రస్తులకు పౌష్టికాహారం అందిస్తున్న వైద్య సిబ్బంది

పెద్దతిప్పసముద్రం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): టీబీ వ్యాధిగ్రస్తులకు సోమవారం మండలంలోని కాట్నగల్లు పంచాయతీలో ఫ్యామిలీ ఫిజీషన్ కార్యక్రమంలో దాతలు పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరెడ్డి, ఎం.మహేష్ న్యూట్రీషన్ ఫుడ్, బిస్కెట్లు అందించారు. ఈ సందర్భంగా టీబీ సూపర్‌వైజర్ రామకృష్ణంనాయుడు మాట్లాడుతూ రెండు వారాలకు మించి దగ్గు, ఆకలి లేకపోవడం, బరువు తగ్గడం, సాయంకాలం జ్వరం రావడం వంటి లక్షణాలు ఉన్న వ్యక్తులు దగ్గరలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గల్ల పరీక్ష చేయించుకోవాలని, నిర్ధారణ అయితే ఇతరులకు సోకకుండా ముందస్తు పరీక్షలు నిర్వహించి మందులు ఉచితంగా ఇస్తామన్నారు. కార్యక్రమంలో ఎంపీహెచ్ సురేంద్ర నాయక్, సీహెచ్‌వో ప్రియాంక, ఏఎన్ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

ఐకమత్యంతో ఆర్టీసీకి ఆదాయం చేకూర్చండి

మదనపల్లె అర్బన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఐకమత్యంతో మెలిగి ఆర్టీసీకి ఆదాయం చేకూర్చాలని మదనపల్లె ఆర్టీసీ వన్ డిపో మేనేజరు వెంకట్రమణారెడ్డి తెలిపారు. సోమవారం డిపో కార్యాలయంలో మదనపల్లె-బెంగళూరు వెళ్లే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయాణికులకు ఎటువంటి సమస్యలు తలెత్తకుండా సమన్వయం పాటించి సర్వీసులు నిర్వహించాలని, ప్రయాణికులతో మర్యాపూర్వకంగా, స్నేహభావంతో మెలగాలన్నారు. కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజరు రేవతి, తదితరులు పాల్గొన్నారు.

శివాలయంలో రుద్రాభిషేకం

పెద్దతిప్పసముద్రం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): మండల కేంద్రమైన పీటీఎంలో వెలసిన ప్రసన్న పార్వతి సమేత విరూపాక్షేశ్వర ఆలయంలో సోమవారం మాసశివరాత్రిని పురస్కరించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం పంచామృతాభిషేకం, ఏకవార రుద్రాభిషేకం, స్వామివారికి ప్రత్యేక అలంకరణ, మహామంగళ హారతి నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలతో పాటు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు.

కలికిరి తహసీల్దార్‌గా సయ్యద్

కలికిరి, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): కలికిరి తహసీల్దారుగా సయ్యద్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు. పెద్దమండెం ఇన్‌చార్జ్ తహసీల్దారుగా వున్న సయ్యద్ కలికిరికి బదిలీపై వచ్చారు. బాధ్యతలు తీసుకున్న అనంతరం వీఆర్వోలతో సమావేశం నిర్వహించి మండలంలో రీ సర్వే సమస్యలు, ఫ్రీ హోల్డ్ భూముల వివరాల గురించి సమీక్షించారు. కాగా ఇక్కడ డీటీగా పనిచేస్తున్న నవీన్‌ను తంబళ్ళపల్లె ఇన్‌చార్జ్ తహసీల్దారుగా నియమించారు.

జిల్లా సమగ్రాభివృద్ధికి రూ.10వేల కోట్లు బడ్జెట్ కేటాయించాలి

మదనపల్లె అర్బన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): జిల్లా సమగ్రాభివృద్ధి కోసం కూటమి ప్రభుత్వం రూ.10వేల కోట్ల ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు సాంబశివ డిమాండ్ చేశారు. సీపీఐ జిల్లా సమితి పిలుపు మేరకు సీపీఐ, ప్రజా సంఘాల ఆధ్వర్యంలో సోమవారం మదనపల్లెలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఖనిజ నిక్షేపాలు, పర్యాటక ప్రాంతాలు ఉన్నప్పటికీ అభివృద్ధి శూన్యమన్నారు. 2021లో ఇసుక మాఫియా దాహానికి అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయి నాలుగు సంవత్సరాలవుతున్నా నేటికీ పట్టించుకోలేదని, ప్రాజెక్టును నూతనంగా నిర్మించాలని, హంద్రీనీవా కాలువ పనులు పూర్తి చేసి ప్రతి సంవత్సరం నీళ్లు వదిలి అనుబంధ చెరువులను నింపాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి చంద్రశేఖర్, ఏఐటీయూసీ నియోజకవర్గ కార్యదర్శి ముబారక్, పట్టణ కార్యదర్శి దేవా, మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మస్తాన్, కార్యదర్శి చలపతినాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను సకాలంలో పరిష్కరించాలి

తంబళ్లపల్లె, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రైతులు, ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి సకాలంలో పరిష్కరించేందుకు చొరవ చూపాలని పార్లమెంటు తెలుగు యువత ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర, టీడీపీ నాయకులు తహసీల్దారును కోరారు. సోమవారం తంబళ్లపల్లె తహసీల్దారుగా శ్రీనివాసులు బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా టీడీపీ నాయకులు స్థానిక రెవెన్యూ కార్యాలయంలో ఆయనను కలసి సన్మానించారు. కార్యక్రమంలో మాజీ మండలాధ్యక్షుడు ఉత్తమ్‌రెడ్డి, పార్లమెంటు కార్యనిర్వహక కార్యదర్శి సోముశేఖర్, రాష్ట్ర బీసీ నాయకుడు తులసీధర్‌నాయుడు, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, సుధాకర్‌రెడ్డి, రేపన సురేంద్ర, కుక్కరాజుపల్లె ఆదిరెడ్డి, బావాజాన్, జగదీష్, రమణారెడ్డి, స్వామిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చెరువు కట్టపై గుంతలు పూడ్చాలని వినతి


కమిషనర్‌కు వినతిపత్రం ఇస్తున్న పునీత్‌కుమార్

మదనపల్లె, జూన్ 16(ఆంధ్ర జ్యోతి): పట్టణంలోని కోమటివాని చెరువు కట్టపై నిర్మించిన రోడ్డుపై గుంతలు పూడ్చాలని బహుజన యువసేన అధ్యక్షుడు పునీత్‌కుమార్ తెలిపారు. ఈ మేరకు ఆయన సోమవారం మున్సిపల్ కమిషనర్ కె.ప్రమీలకు వినతిపత్రం అందజేశారు. రోడ్డుపై గుంతలు ప్రమాదకరంగా మారాయని, అలాగే చెరువుకట్టపై అటు, ఇటు సేఫ్టీ రాడ్లు విరిగిపోయాయని, రాత్రివేళలో ఏదైనా ప్రమాదం జరిగే అవకాశం ఉందని, వీటిపై చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమిషనర్‌ను కోరారు.

ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన సౌకర్యాలు

వాల్మీకిపురం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో మెరుగైన విద్యతో పాటు సౌకర్యాలు కల్పిస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ కోసూరి చంద్రమౌళి అన్నారు. సోమవారం స్థానిక నెహ్రూనగర్, ప్యారంపల్లె ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు కిట్లు, స్టేషనరీ వస్తువులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి, మాజీ సింగిల్‌విండో అధ్యక్షుడు కోసూరి రమేష్, ప్రధానోపాధ్యాయుడు బాలాజీ, నాయకులు పీవీ నారాయణ, రాజేంద్రాచారి, కేకే నాయుడు, గోవిందు, అనిల్, స్కూల్ కమిటీ చైర్మన్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎన్నికల పరిశీలకులుగా పీటీఎం మండల వాసుల నియామకం

పెద్దతిప్పసముద్రం జూన్ 16(ఆంధ్రజ్యోతి): స్థానిక సంస్థల ఎన్నికల పరిశీలకులుగా పెద్దతిప్పసముద్రం మండలానికి చెందిన ఇద్దరిని తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నియమించింది. పెద్దతిప్పసముద్రం మండలం టి.సదుం గ్రామపంచాయతీకి చెందిన ములకలచెరువు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ శ్రీనాథ్‌రెడ్డి, పేతుపేట గ్రామపంచాయతీకి చెందిన మాజీ జెడ్పీటీసీ గూటం ఈశ్వరప్పను నియమించారు. శ్రీనాథ్‌రెడ్డిని రైల్వేకోడూరు నియోజకవర్గం పెనగలూరు మండలానికి, ఈశ్వరప్పను రాజంపేట నియోజకవర్గం ఒంటిమిట్ట మండలానికి ఎన్నికల పరిశీలకులుగా నియమించారు. తమపై నమ్మకంతో పార్టీ అధిష్ఠానం బాధ్యతను అప్పగించిదని, పార్టీ బలోపేతానికి తమ వంతు కృషి చేస్తామని తెలిపారు.

రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

- రాయితీ వేరుశనగ విత్తనకాయల పంపిణీ
- ప్రారంభించిన టీడీపీ నాయకులు


కన్నెమడుగు రైతు సేవా కేంద్రంలో రైతులకు వేరుశనగ విత్తన కాయలు పంపిణీ చేస్తున్న కూటమి నాయకులు

తంబళ్లపల్లె, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రైతుల సంక్షేమం, అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయమని టీడీపీ బీసీ నాయకుడు రేపన బాబు అన్నారు. సోమవారం మండలంలోని పలు రైతు సేవా కేంద్రాల్లో కూటమి నాయకులు రైతులకు సబ్సిడీ వేరుశెనగ విత్తన కాయల పంపిణీని ప్రారంభించారు. ఈ సందర్భంగా కన్నెమడుగులో బాబు మాట్లాడుతూ సబ్సిడీ పోను రైతులు రూ.1675 చెల్లించి 30కేజీల వేరుశెనగ కాయల బస్తా పొందవచ్చునన్నారు. ఈనెల 20న అన్నదాత సుఖీభవ, పీఎం కిసాన్ నిధులను రైతుల అకౌంట్లో జమ చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు. రైతులు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు భాస్కర్‌రెడ్డి, మదన్ మోహన్, టీడీపీ నాయకులు భూమిరెడ్డి, రామ్మోహన, శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

రైతులకు వేరుశనగ కాయల పంపిణీ

మదనపల్లె, జూన్ 16(ఆంధ్రజ్యోతి): బి.కొత్తకోట మండలం మొటుకుపల్లె గ్రామంలో సోమవారం టీడీపీ రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి మొటుకు శివ రైతులకు వేరుశనగ విత్తనకాయలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గతేడాది పోలిస్తే, ఈసారి రుతుపవనాలు అనుకూలంగా ఉన్నాయని, దీంతో సాగు మరింత పెరిగే అవకాశముందన్నారు. రాయితీతో ఇస్తున్న విత్తనకాయలను ప్రతి రైతు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం అక్కడి పాఠశాలలోని విద్యార్థులకు బ్యాగులు, పుస్తకాలు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు జి.రఘుపతినాయుడు, బద్దుల రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రైతులు సద్వినియోగం చేసుకోవాలి

గుర్రంకొండ, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ప్రభుత్వం రైతులకు సబ్సిడీపై సరఫరా చేస్తున్న వేరుశనగ విత్తనకాయలను సద్వినియోగం చేసుకోవాలని టీడీపీ నాయకులు అన్నారు. మండలంలోని అమిలేపల్లె సచివాలయం పరిధిలోని రైతులకు సోమవారం వేరుశనగ విత్తన కాయలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతుల సంక్షేమం కోసం ప్రభుత్వం పని చేస్తోందన్నారు. కార్యక్రమంలో నాయకులు బయ్యారెడ్డి, సాగర్, క్రాంతి, రెడ్డెప్పరెడ్డి, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.


విత్తన కాయలను పంపిణీ చేస్తున్న టీడీపీ నాయకులు

శిశు మరణాలను తగ్గించేందుకే స్టాప్ డయేరియా


ప్రజలకు అవగాహన కల్పిస్తున్న వైద్యాధికారులు

వాల్మీకిపురం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఐదేళ్లలోపు పిల్లల మరణాలను తగ్గించేందుకే ప్రభుత్వం స్టాప్ డయేరియా కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు చింతపర్తి పీహెచ్‌సీ వైద్యాధికారి జులేఖాబేగం అన్నారు. సోమవారం స్థానిక పీహెచ్‌సీలో డయేరియాపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 16 నుండి జూలై 31వరకు స్టాప్ డయేరియా కార్యక్రమం కొనసాగుతుందని, పీహెచ్‌సీ పరిధిలోని ఆశా వర్కర్లు ప్రతిరోజూ ఇళ్లను సందర్శించి ఐదేళ్లలోపు పిల్లలు ఉన్న వారికి రెండు ఓఆర్ఎస్ ప్యాకెట్లు, 14జింక్ మాత్రలు పంపిణీ చేయాలన్నారు. అలాగే విరేచనాలు, జబ్బుల బారిన పడిన చిన్నారులను గుర్తించి తక్షణం ఆస్పత్రులలో చికిత్సలు చేయించాలన్నారు. కార్యక్రమంలో డాక్టర్లు సాయిశ్రీ, పీర్‌ఖాదర్, సూపర్‌వైజర్ సుధాకర్, బానుబీ, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

డయేరియా పట్ల అప్రమత్తంగా ఉండాలి

నిమ్మనపల్లి, జూన్ 16(ఆంధ్రజ్యోతి): డయేరియా వ్యాధిపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హెల్త్ ఎడ్యుకేటర్ మహమ్మద్‌రఫీ అన్నారు. సోమవారం కొండయ్యగారిపల్లి పంచాయతీ కొమ్మిరెడ్డిగారిపల్లిలో ప్రజలకు డయేరియాపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అతిసారా (డయేరియా) వ్యాధిని నియంత్రించాలంటే కాచి చల్లార్చిన నీటిని తాగాలని, రోడ్డుపై అమ్మే పానీయాలు, జ్యూస్ వంటివి తాగరాదని తెలిపారు. భోజనానికి ముందు చేతులను పరిశుభ్రం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో సిహెచ్‌వో ఇంద్రాని, ఆశలు ప్రజలు పాల్గొన్నారు.

జీవో నెం:107, 108లను రద్దు చేయాలి

రామసముద్రం, జూన్ 16(ఆంధ్రజ్యోతి): మెరిట్ ఆధారంగా ఎంబీబీఎస్ సీట్లు సాధించిన పేద విద్యార్థులకు శాపంగా మారుతున్న జీవో 107, 108నంబర్లను తక్షణమే రద్దు చేయాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మాధవ్ డిమాండు చేశారు. సోమవారం నిర్వహించిన ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పేద విద్యార్థులకు ఈ జీవోలు అన్యాయంగా మారాయని, ప్రజా విద్యను కార్పొరేటీకరణ దిశగా తీసుకెళ్తున్నాయని అసహనం వ్యక్తం చేశారు. అలాగే రాష్ట్రంలో కొత్తగా స్థాపించిన 17మెడికల్ కాలేజీలను పీ4 మోడల్ (పబ్లిక్-ప్రైవేట్-పార్టనర్‌షిప్) ద్వారా నడపాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెనక్కి తీసుకోవాలని, పూర్తిగా ప్రభుత్వ నిర్వహణలోనే ఈ కళాశాలలు కొనసాగించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి ఇలాహి, ఉపాధ్యక్షుడు మణికంఠ, గర్ల్స్ కన్వీనర్, కోకన్వీనర్ పూజ, నిరీష పాల్గొన్నారు.

నాలుగు నెలల పెండింగ్ జీతాలు చెల్లించాలి

పీలేరు రూరల్, జూన్ 16 (ఆంధ్రజ్యోతి): ప్రభుత్వ పాఠశాలల్లో ఏళ్ల తరబడి పనిచేస్తున్న స్కావెంజర్స్, స్వీపర్లకు నాలుగు నెలల పెండింగ్ జీతాలు సత్వరం చెల్లించాలని కోరుతూ డీవైఈవో వై.లోకేశ్వర్‌రెడ్డికి వినతిపత్రం ఇచ్చారు. సోమవారం పీలేరు ఎమ్మార్సీ కార్యాలయంకు వచ్చిన డీవైఈవోను కలసి చాలీ చాలని జీతాలతో పని చేస్తున్నామని, అయితే ఆ జీతాలు సైతం పెండింగ్ పెట్టడంతో ఇంటిల్లిపాది పస్తులున్నామని ఆవేదన వ్యక్తం చేశారు. జీవో నెంబర్ 108 ప్రకారం నెలకు రూ.18వేల వేతనం చెల్లించాలన్నారు. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ వింగ్‌లోకి ప్రస్తుతం పనిచేస్తున్న వర్కర్లను చేర్పించాలని డిమాండ్ చేశారు. దుర్భర జీవితాలు అనుభవిస్తున్న కార్మికులకు నెలనెలా మొదటి వారంలో జీతాలు చెల్లించి ఆదుకోవాలని కోరారు. ఏఐటీయూసీ పీలేరు నియోజకవర్గ కార్యదర్శి నరసింహులు, జిల్లా కార్యదర్శి యశోద, వెంకట్రావమ్మ, నీరజమ్మ, సుమతి, సూర్‌జహాన్ తదితరులు పాల్గొన్నారు.

మాట నిలబెట్టుకున్న ప్రభుత్వం : ఎమ్మెల్యే


విద్యాసామగ్రిని పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే షాజహాన్‌బాషా

మదనపల్లె టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): ఎన్నికల ముందు ఇచ్చిన హామీని కూటమి ప్రభుత్వం నిలబెట్టుకుందని ఎమ్మెల్యే షాజహాన్‌బాషా అన్నారు. సోమవారం స్థానిక ఒకటో వార్డులోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో వార్డు టీడీపీ ఇన్‌చార్జి డాన్స్ రెడ్డెప్ప ఆధ్వర్యంలో విద్యార్థులకు ఆయన నోటు పుస్తకాలు, స్కూల్ బ్యాగులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఇంట్లో ఎంతమంది పిల్లలు చదువుతుంటే వారందరికి తల్లికి వందనం పథకం డబ్బులను తల్లుల ఖాతాల్లో ప్రభుత్వం జమ చేస్తోందని, ఓర్వలేని వైసీపీ నాయకులు కల్లబొల్లి కబుర్లు చెబుతున్నారన్నారు. వార్డు టీడీపీ ఇన్‌చార్జి డాన్స్ రెడ్డెప్ప సొంత డబ్బులు వెచ్చించి విద్యార్థులను ఆదుకోవడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు యర్రబెల్లి వెంకటరమణారెడ్డి, మల్లికార్జున నాయుడు తదితరులు పాల్గొన్నారు.

తల్లికి వందనాన్ని వక్రీకరిస్తే సహించం : టీడీపీ

మదనపల్లె టౌన్, జూన్ 16(ఆంధ్రజ్యోతి): రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న తల్లికి వందనం పథకాన్ని వైసీపీ నాయకులు వక్రీకరిస్తే సహించమని రాజంపేట పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ఆర్‌జే వెంకటేష్ హెచ్చరించారు. సోమవారం స్థానిక బెంగళూరు బస్టాండు వద్ద ఉన్న టీడీపీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. కూటమి ప్రభుత్వం ఏడాది పాలనలో సామాజిక పింఛన్లను పెంచిందని, ఏడాదికి మూడు ఉచిత గ్యాస్ సిలెండర్ల పంపిణీ, పేదలకు అందుబాటులో అన్న క్యాంటీన్లను ఏర్పాటు చేసి కడుపు నింపుతోందన్నారు. ఇప్పుడు తల్లికి వందనం పథకం కింద రూ.15వేలు చొప్పున జమ చేస్తోందని, గిట్టని వైసీపీ నేతలు నోరు పారేసుకోవడం మంచిది కాదన్నారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు సుద్దిళ్ల సుధాకర్, నాగూర్ వలి, రెడ్డిరామ్‌ప్రసాద్, నరసింహులు, చంద్రశేఖర్ పాల్గొన్నారు.

తల్లికి వందనం..పేదల ఇంట ఆనందం

తంబళ్లపల్లె, జూన్ 16(ఆంధ్రజ్యోతి): కూటమి ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన తల్లికి వందనం పథకంతో పేదల ఇళ్లలో ఆనందం నెలకొందని తెలుగు యువత పార్లమెంటు ఉపాధ్యక్షుడు దేరంగుల చంద్ర అన్నారు. సోమవారం స్థానిక ఎన్టీఆర్ ఘాట్ వద్ద తల్లికి వందనం అమలు చేసిన సీఎం చంద్రబాబునాయుడు, డిప్యూటీ సీఎం పవన్‌కళ్యాణ్ చిత్రపటాలకు లబ్ధిదారులు, కూటమి నాయకులు క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో బీసీ నాయకుడు తులసీధర్‌నాయుడు, టీడీపీ సీనియర్ నాయకుడు ఉత్తమ్‌రెడ్డి, పార్లమెంటు కార్యనిర్వహక కార్యదర్శి సోముశేఖర్, మాజీ జడ్పీటీసీ రామచంద్ర, సుధాకర్‌రెడ్డి, కుక్కరాజుపల్లె ఆదిరెడ్డి, బావాజాన్, రామ్మూర్తినాయుడు, ఎమ్మార్పీఎస్ ఇంచార్జి వేటా మల్లికార్జున, జగదీష్, భాస్కర్, మ్యూజికల్‌శివ, మధుసూదన్, నరేంద్ర, రెడ్డప్ప, ఐసులకిట్ట, మునాఫ్ లబ్దిదారులు పాల్గొన్నారు.